సంపుటి 07, సంచిక 08

అక్టోబరు 16-31, 2026

ఉచిత పంపిణీ కోసం

న్యూ ఇండియా సమాచార్

Follow Us @NISPIBIndia









జాతీయ ఐక్యతా దినోత్సవ ప్రత్యేకం

'ఏక్ భారత్' శక్తి

'శ్రేష్ఠ భారత్' సంకల్పం



సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు ముగుస్తున్న తరుణంలో "ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్" స్ఫూర్తి కేవలం సాంస్కృతిక బంధాలను పటిష్టం చేసే లక్ష్యాన్ని దాటుకుని భారత్ విధానపరమైన నిర్ణయాల్లో అంతర్భాగమైంది. గత 11 సంవత్సరాల కాలంలో సమీకృత వ్యవస్థలు జీవన ప్రమాణాలను సరళతరం చేయడమే కాకుండా, పౌరులను సాధికారులను చేయడంతోపాటు భాగస్వామ్య భారతీయ గుర్తింపును పటిష్టం చేశాయి.



ఉగ్రవాదాన్ని 'ఏ మాత్రం సహించని' భారత్ విధానం

"మన్ కీ బాత్" (మనసులో మాట) కార్యక్రమం దేశ పౌరులు సాధించిన విజయాలను బహిర్గతం చేయడం మాత్రమే కాదు... దేశం సాధించిన విజయాలను కూడా ప్రముఖంగా ప్రస్తావిస్తుంది. ఈ వేదికపై చర్చించిన విజయాల నుంచి దేశ వ్యాప్తంగా పౌరులు స్ఫూర్తిని పొందుతారు. సెప్టెంబర్ 27వ తేదీన ప్రసారమైన 'మన్ కీ బాత్' 138వ ఎపిసోడ్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సర్జికల్ దాడులు, డిజిటల్ సెన్సస్, భారత సంస్కృతి, పురాతన దేవాలయాలు, స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ, మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారోద్యమం, క్రీడలు, ఒడిఓపి (ఒక జిల్లా - ఒక ఉత్పత్తి), పౌష్టికాహారం వంటి అనేక ప్రధానాంశాలు చర్చించారు. ఆ కార్యక్రమం ముఖ్యాంశాలు...

- **సర్జికల్ దాడులు:** పది సంవత్సరాల క్రితం అంటే 2016 సెప్టెంబర్ 28-29 తేదీల్లో పాకిస్తాన్ లోని ఉగ్రవాదుల రహస్య స్థావరాలపై భారత సైన్యం సర్జికల్ దాడులు నిర్వహించింది. ఉగ్రవాదంపై కత్తి దూసేందుకు సాహసులైన భారత సైనికులు వాస్తవాధీన రేఖను (ఎల్ఓసి) దాటిన తీరు చూసి ప్రపంచం యావత్తు విస్తుపోయింది.

- **దీటైన జవాబు:** ఉగ్రవాదులు భారత్‌పై ఎలాంటి దురాగతానికి పాల్పడినా వారికి సరైన బుద్ధి చెప్పి తీరుతామనే స్పష్టమైన సందేశాన్ని భారత్ గత దశాబ్ది కాలంలో బాలాకోట్ దాడుల నుంచి "ఆపరేషన్ సిందూర్" వరకు విభిన్న చర్యల ద్వారా ప్రపంచానికి పదే పదే చాటి చెప్పింది.

- **"ఉగ్రవాదాన్ని ఏ మాత్రం సహించని" విధానం:** ఆధునిక భారతం ఉగ్రవాదాన్ని "ఏ మాత్రం సహించని విధానం" అనుసరిస్తోంది. ఆ వైఖరి అనుసరించడం ద్వారా సాధించిన ఫలితం మనందరికీ కనిపిస్తూనే ఉంది.

- **రామ జన్మభూమి ఉద్యమం:** విశ్వ హిందూ పరిషత్ పూర్వ అంతర్జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ స్వర్గీయ అశోక్ సింఘాల్ రామ జన్మభూమి ఉద్యమానికి చూపిన దిశ, అందించిన శక్తి అయోధ్యలో అద్భుతమైన రామాలయ ఆవిర్భావానికి దారి తీసింది. ఆ అద్భుత ఆలయాన్ని మనమందరం ఇప్పుడు చూస్తూనే ఉన్నాం.

- **తొలి సౌర-శక్తి ఆధారిత గ్రామం:** మొధేరా కేవలం దేశంలో సూర్య దేవాలయానికి ప్రసిద్ధి చెందిన గ్రామం కాదు. గుజరాత్ లోని ఆ గ్రామం ఇప్పుడు దేశంలో తొలి సౌర-శక్తి ఆధారిత గ్రామంగా సైతం మారింది. నేడు మొధేరా గ్రామం పూర్తిగా సౌరశక్తితో పని చేయడంతో పాటు దేశ సుస్థిరతకు ఒక ఉదాహరణగా నిలిచింది.

- **కొత్త అవకాశాలు:** ఉత్తర్ ప్రదేశ్ లోని ప్రతాప్‌గఢ్‌లో ఉసిరి కొత్త అవకాశాలకు ఆధారంగా మారింది. "ఒక జిల్లా, ఒక ఉత్పత్తి" కార్యక్రమం ద్వారా ఉసిరి ఆధారిత ఉత్పత్తులు తయారుచేసే స్థానిక సంస్థలు ఉత్తేజం పొందుతున్నాయి. నేడు ప్రతాప్‌గఢ్‌లో సుమారు 100కు పైగా సంస్థలు ఉసిరి ప్రాసెసింగ్ కార్యకలాపాల్లో పని చేస్తున్నాయి.

- **పోషక విలువలు కలిగిన మునగ (మోరింగా):** చత్తీస్‌గఢ్ "హర్ ఘర్ ముంగా-ఘర్ ఘర్ ముంగా" (ప్రతీ ఇంటికీ మునగ) ప్రచారం ప్రారంభించింది. తద్వారా ప్రజలు పోషక విలువలు కలిగిన మునగ లేదా మోరింగాను తమ రోజువారీ ఆహారంలో చేర్చుకునేలా ప్రోత్సహిస్తున్నారు.

- **అష్ట వినాయక్ యాత్ర:** పాంథౌన్ తిర్థానాన్ ప్రయత్నాల ఫలితంగా థాయ్‌లాండ్‌కు చెందిన భక్తుల్లో అష్టవినాయక యాత్ర ప్రాచుర్యం పొందింది. ఉత్తర థాయ్‌లాండ్‌లోని చాంగ్ మాయ్‌లో ఆయన 2002వ సంవత్సరంలో గణేశ్ హిమాల్ మ్యూజియం ప్రారంభించారు. నేడు ఆ మ్యూజియంలో 10,000లకు పైగా గణేశ విగ్రహాలున్నాయి.

- **మాదక ద్రవ్యాల దురలవాటు మాన్పించే ఉద్యమం:** "నషా ముక్త్ యువ అభియాన్" (మాదక ద్రవ్య రహిత యువత ప్రచారం) దేశవ్యాప్తంగా లక్షలాది మంది యువతీ యువకులు మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ తీసుకున్నారు. నేడు వారు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయడంతో పాటు ఈ సందేశాన్ని ఇతరులకు వ్యాపింపచేసే బాధ్యత కూడా స్వీకరించారు.

- **స్ఫూర్తిదాయకమైన ఉదాహరణ:** కేవలం ప్రకృతిని సంరక్షించడంతోనే దానితో మన బంధం తీరిపోదు. ప్రకృతి గురించి మనం శ్రద్ధ చూపించినప్పుడు తరచుగా అది మన జీవితాలకు కూడా మద్దతుగా నిలుస్తుంది. పశ్చిమ బెంగాల్ లోని సుందర్‌బన్స్‌లో కొందరు మహిళలు ప్రకృతి-మనిషి బంధానికి స్ఫూర్తిదాయకమైన ఉదాహరణగా నిలుస్తున్నారు.

- **ఏనుగుల గుంపులు:** అస్సాంలోని సోనై రూపై వన్యప్రాణి సంరక్షణ కేంద్రానికి ఏనుగులు తిరిగి వస్తున్నాయి. ఎన్నో సంవత్సరాలుగా ఏనుగులు మచ్చుకైనా కనిపించని ఆ ప్రాంతంలో నేడు మరోసారి అక్కడక్కడా ఏనుగుల గుంపులు కనిపిస్తున్నాయి.

మన్ కీ బాత్ కోసం
ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

న్యూ ఇండియా సమాచార్

సంపుటి 7, సంచిక 08 | అక్టోబరు 16-31, 2026

సంపాదకులు

ధీరేంద్ర ఓఝా
ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్,
పత్రికా సమాచార కార్యాలయం,
న్యూఢిల్లీ

సీనియర్ కన్సల్టింగ్ ఎడిటర్

సంతోష్ కుమార్

సీనియర్ అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్

పవన్ కుమార్

అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్స్

అభిలేష్ కుమార్
చందన్ కుమార్ చౌదరి

లాంగ్వేజ్ ఎడిటర్లు

సుమిత్ కుమార్ (ఇంగ్లీష్)
రజనీశ్ మిశ్రా (ఇంగ్లీష్)
నదీమ్ అహ్మద్ (ఉర్దూ)

సీనియర్ డిజైనర్

ఫూల్ చంద్ తివారీ

డిజైనర్స్

సత్యమ్ సింగ్
అనిల్ కుమార్



13 భాషల్లో అందుబాటులో ఉన్న 'న్యూ ఇండియా సమాచార్' చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి


https://newindiasamachar.pib.gov.in/news.aspx

'న్యూ ఇండియా సమాచార్' పాత సంచికలను చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి:

https://newindiasamachar.pib.gov.in.archive.aspx

'న్యూ ఇండియా సమాచార్' పై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు 'X' లో @NISPIBIndiaను అనుసరించండి.

లోపలి పేజీల్లో...



ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్

సాంస్కృతిక సమగ్రత నుంచి వ్యవస్థల ఏకీకరణ వరకు...

దేశ ప్రగతికి, సమాజ శ్రేయస్సుకు బలమైన పునాది ఐక్యత. 2015 అక్టోబర్ 31వ తేదీన సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి రోజున ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పుణ్యభూమి కేవడియా నుంచి "ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్" కార్యక్రమం ప్రారంభించారు. 550 రాచరిక రాజ్యాలను ఒకే దేశంగా ఐక్యం చేసిన సర్దార్ పటేల్ దార్శనికతా స్ఫూర్తితో 11 సంవత్సరాల క్రితం ప్రారంభించిన "ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్" కార్యక్రమం పన్నులు, రేషన్, పెన్షన్లు, రాజ్యాంగం, పరీక్షలు, పరిశోధనలు సహా విభిన్న రంగాల్లో డజన్ల కొద్ది చర్యలకు మార్గం సుగమం చేసింది. ఇవన్నీ నేడు "ఒకే దేశం-ఒకే వ్యవస్థ"కు మూలస్తంభాలుగా నిలుస్తున్నాయి. | 10-27

సెమీకాన్ ఇండియా 2026

ఆవిష్కరణలు, పెట్టుబడులు, వృద్ధిలో కొత్త అవకాశాలకు ద్వారం తెలిచిన

సెమీ కండక్టర్

ఆధునిక టెక్నాలజీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని దేశ, విదేశాల్లోని యువతకు పిఎం నరేంద్ర మోదీ పిలుపు

| 32-33



పిఎం ప్రత్యేక వ్యాసం

"దృఢ సంకల్పం, నిరాడంబరతల కలబోత శ్రీ అశోక్ సింఘాల్ వ్యక్తిత్వం"



అశోక్ సింఘాల్ జయంతి సందర్భంగా ఆయన జీవితం, ఆలోచనలకు నివాళి అర్పిస్తూ పిఎం నరేంద్ర మోదీ కలం నుంచి జాలువారిన వ్యాసం | 7-9

సంక్షిప్త సమాచారం | 4-5

వ్యక్తిత్వం: కొమురం భీమ్
"జల్, జంగల్, జమీన్" నినాదం ఇచ్చిన యోధుడు | 6

రబీ పంటలకు మద్దతు ధరల పెంపు; హరిత ఇంధన కారిడార్లు ఫేజ్-IIIకు ఆమోదం
కేంద్ర మంత్రిమండలి సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలు | 28-29

భవిష్యత్తుకు యువతను సంసిద్ధం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం
51,000లకు పైగా నియామక పత్రాల పంపిణీ | 30-31

అనుసంధానతకు ఉత్తేజం... ఆత్మనిర్భర్ భారత్ పటిష్ఠత
10 సంవత్సరాల ఉడాన్ | 34-35

బెంగాల్‌లో మహిళల సాధికారత
అన్నపూర్ణ పథకంలో భాగంగా 4వ వాయిదాగా రూ.3,000 విడుదల | 36-37


అభివృద్ధికి సమాంతరంగా పర్యావరణ పరిరక్షణ
వాతావరణ మార్పులపై అంతర్జాతీయ సదస్సులో పిఎం నరేంద్ర మోదీ ప్రసంగం | 38-39

రాజధాని సంధానతకు నూతనోత్తేజం
బారాపుల్లా ఫేజ్-3 ఎలివేటెడ్ కారిడార్‌ను ప్రారంభించిన హోం మంత్రి అమిత్ షా | 42

72వ జాతీయ చలనచిత్ర అవార్డులు

72వ జాతీయ చలనచిత్ర అవార్డులు

భారతీయ సినిమాలో భవిష్యత్తు అవకాశాలు



72వ జాతీయ ఫిలిం అవార్డులను ప్రదానం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము | 40-41



Published: Kanchan Prasad, Director General, on behalf of Central Bureau of Communication
Communication Address : Room No–1077, Soochna Bhawan, CGO Complex, New Delhi -110003.
E-Mail : response-nis@pib.gov.in, RNI No. : DELTEL/2020/78829

సంపాదకీయం...

ఐక్యతా స్ఫూర్తికి

పట్టం కట్టిన సర్దార్ పటేల్ దార్శనికత

11 సంవత్సరాల "ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్"

సాదర నమస్కారం,

ఒక దేశ పటం లేదా భౌగోళిక సరిహద్దులు అనేవి ఆ దేశ రాజకీయ శక్తికి మాత్రమే చిహ్నం కాదు... లోతైన ఏకతా భావాన్ని అవి ప్రతిబింబిస్తాయి. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన వెనువెంటనే భారతరత్న సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ ఈ కట్టుబాటును స్వీకరించారు. దేశమంతటా చెల్లాచెదరుగా విస్తరించి ఉన్న 550 రాచరిక రాజ్యాలను ఐక్యం చేసి ఒక ఏకీకృత దేశంగా మలచారు. కేవలం చరిత్రను లిఖించడం ద్వారా ఎవరూ కాలాన్ని వృధా చేయకూడదు...చరిత్ర సృష్టించేందుకు శ్రమించాలని సర్దార్ పటేల్ ప్రగాఢంగా నమ్మారు. ఆయన నిర్ణయాల్లో కూడా ఆ స్ఫూర్తి ప్రతిబింబించేది.

ఆచరణలో వాస్తవిక వాది, సంకల్పంలో నిజాయతీపరుడు, కార్యాచరణలో మానవతా వాది, లక్ష్యంలో జాతీయతా వాది అయిన సర్దార్ పటేల్‌కు "ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్" దృష్టికోణం ఒక్కటే సర్వోన్నతం. ఆ స్ఫూర్తికి నిలువెత్తు రూపమే "ఐక్యతా విగ్రహం". దేశ వ్యాప్తంగా రైతుల పనిముట్ల నుంచి సేకరించిన ఇనుమును ఉపయోగించి ఆ విగ్రహం తయారుచేశారు.

సర్దార్ పటేల్ వారసత్వాన్ని మరింతగా ముందుకు నడుపుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2015 అక్టోబర్ 31వ తేదీన "ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్" కల సాకారం చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. గత 11 సంవత్సరాలుగా రూపొందించిన అనేక విధానాల ద్వారా ఆ సంకల్పాన్ని వాస్తవ రూపంలోకి తెచ్చారు. ఏకీకృత పన్నుల వ్యవస్థ రాష్ట్రాలకు చెందిన మార్కెట్లన్నింటినీ సమీకృతం చేసింది. "ఒకే ర్యాంక్ - ఒకే పెన్షన్" పథకం దశాబ్దాలుగా సైనికుల్లో గల వ్యత్యాసాలను తొలగించింది. రాజ్యాంగంలోని 370వ అధికరణం రద్దు జమ్ము కశ్మీర్ సహా దేశవ్యాప్తంగా పౌరులందరికీ ఒకే రకమైన రాజ్యాంగ హక్కులను విస్తరించింది. దేశమంతటా ఒకే భారతీయ ప్రామాణిక కాలమానం (ఐఎస్‌టి) అమలు పరిచేందుకు నిబంధనలు రూపొందించారు. ఇప్పటికే "ప్రాచీన భాషలు"గా మనుగడలో ఉన్న తమిళ, తెలుగు, సంస్కృత, మలయాళ, ఒడియా, కన్నడ.. భాషలకు తోడుగా నూతన విద్యా విధానంలో మరాఠీ, బంగ్లా, అస్సామీ, పాళి, ప్రాకృత.. భాషలకు కూడా ఆ హోదా కల్పించడం సహా భారతీయ భాషలకు కల్పించిన ప్రాధాన్యత వల్ల ఐక్యత మరింత పటిష్ఠమవుతుంది. వేగంగా విస్తరిస్తున్న రైలు, రోడ్డు, హైవే, ఇంటర్నెట్ నెట్‌వర్క్‌ల సహాయంతో గ్రామాలను నగరాలతో అనుసంధానం చేయడం ద్వారా ఆ ఐక్యత మరింత సుస్థిరమైంది.

మనం అక్టోబర్ 31వ తేదీని ప్రతీ సంవత్సరం మాదిరిగానే సర్దార్ పటేల్ జయంతిని పాటించడం వల్ల కేవలం ఆయనను గుర్తు చేసుకోవడమే కాదు... ఆయన సంకల్పాన్ని పునరుత్తేజితం చేసే సందర్భంగా కూడా నిలుస్తుంది. మేం తాజాగా ప్రచురిస్తున్న ఈ జాతీయ ఐక్యతా దినోత్సవ సంచికలోని ముఖపత్ర కథనం 11 సంవత్సరాల క్రితం ప్రారంభమైన "ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్" స్ఫూర్తి ఏ విధంగా దృఢ సంకల్పంగా మారి పాలనా వ్యవస్థలు, విధానాలను సమీకృతం చేసిందన్న అంశాన్ని వివరిస్తుంది.

ఇక ఈ సంచికలో కేంద్ర మంత్రిమండలి నిర్ణయాలతో పాటు వ్యక్తిత్వ విభాగంలో దేశంలో తొలిసారిగా "జల్, జంగల్, జమీన్" (నీరు, అడవి, భూమి) అని నినదించిన కొమురం భీమ్ గురించి చదవండి. వీటికి తోడుగా 'ఉడాన్ పథకం' దశాబ్ది ప్రయాణం, గత 15 రోజుల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న కార్యక్రమాల వివరాలు ఉన్నాయి.

లోపలి కవర్ పేజీలో "మన్ కీ బాత్", వెనుక కవర్ పేజీపై 'అజాద్ హింద్ ప్రభుత్వ వ్యవస్థాపక దినోత్సవం' (అక్టోబర్ 21) సందర్భంగా ప్రత్యేక కథనం ఈ సంచికలోని ఇతర ఆకర్షణలు.

మీ అమూల్యమైన సలహాలు పంపుతూ ఉండండి.



(ధీరేంద్ర ఓఝా)

హిందీ, ఇంగ్లీషు సహా 11 భాషల్లో పత్రికను చదవండి/డౌన్ లోడ్ చేసుకోండి.

https://newindiasamachar.pib.gov.in/

మెయిల్ బాక్స్





న్యూ ఇండియా సమాచార్ పత్రిక ఎంతో ఉపయోగకరం

నేను "న్యూ ఇండియా సమాచార్" పత్రిక క్రమం తప్పకుండా చదువుతాను. భారత ప్రభుత్వ పథకాలు, విధానాలు, కరెంట్ ఎఫైర్స్ పై తాజా సమాచారం తెలుసుకునేందుకు ఈ పత్రిక ఎంతో ఉపయోగకరం అని నేను గుర్తించాను. దేశ ప్రగతి గురించి తెలుసుకోవడం ద్వారా నాలోని జ్ఞానాన్ని పెంచుకునేందుకు, దేశ పురోగతిలో నా పాత్రను అర్థం చేసుకునేందుకు, బాధ్యతాయుతమైన పౌరుడుగా నేను క్రియాశీలంగా భాగస్వామి అయ్యేందుకు స్ఫూర్తిదాయకంగా ఈ పత్రిక నిలుస్తుంది

నివేశ్ గోయల్
goyalnivesh98@gmail.com

కొత్త సంచిక కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను

నేను "న్యూ ఇండియా సమాచార్" పత్రిక చదవడాన్ని ఇష్టపడతాను. కొత్త సంచిక కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను. ఈ పత్రిక చదివిన ప్రతి సారి భారతదేశ సాంస్కృతిక, మత వైవిధ్యం గురించి ఎంతో నేర్చుకుంటున్నాను. దీనికి తోడు భారతదేశ అభివృద్ధి సామర్థ్యాన్ని ఈ పత్రిక చక్కగా ప్రదర్శిస్తుంది. "వికసిత్ భారత్ 2047" లక్ష్యం సాధించడంలో భాగంగా ప్రతీ రంగం ఎంత వేగంగా పురోగమిస్తోందో స్పష్టంగా తెలియచేస్తుంది.

shivanshchouhan397@gmail.com

లక్ష్యసాధన దిశగా మన పయనం

న్యూ ఇండియా సమాచార్ పత్రికను తొలిసారి పూర్తిగా చదివాను. ఇప్పుడు కొత్త సంచిక కోసం ఎదురు చూస్తున్నాను. ఈ పత్రిక ఎంతో ఉపయోగకరమైన సమాచారం అందిస్తుంది. లక్ష్యాల దిశగా దేశ ప్రజలు అవిశ్రాంతంగా చేస్తున్న ప్రయాణాన్ని ప్రముఖంగా తెలియచేస్తుంది. భారతదేశం ఎల్లప్పుడూ జ్ఞానానికి కేంద్ర స్థానం. నా నుంచి ఒక సలహా ఇస్తున్నాను. భారతదేశ స్థూల పురోగతి మూలాలను పటిష్టం చేయడంలో బాలల అభివృద్ధి కీలక పాత్ర పోషిస్తుంది. ఈ కారణంగా బాలల అభివృద్ధికి ఈ పత్రికలో సముచిత స్థానం కల్పించాలి. ఈ వేదిక ద్వారా భవిష్యత్ మరింత భద్రమవుతుంది.

nanda.purnimaa@gmail.com

వివిధ పథకాలపై సమగ్ర సమాచారం

న్యూ ఇండియా సమాచార్ పత్రిక ఏడు సంవత్సరాలుగా ప్రచురణ అవుతోంది. ఇది విస్తృతంగా చదువుతున్న పక్ష పత్రిక. వివిధ పథకాలు, ప్రధాన ప్రాజెక్టులు, నూతన విద్యా విధానం, ప్రధానమైన చట్టాల్లో మార్పులు, పర్యావరణ సంరక్షణ చర్యలు, ప్రపంచ స్థాయిలో శక్తిమంతమైన వాణిజ్య సంబంధాలు సహా భిన్న అంశాలపై సవివరమైన సమాచారాన్ని ఈ పత్రిక ప్రచురిస్తుంది. ఈ పత్రిక నా జ్ఞానాన్ని ఎంతగానో విస్తరింపచేసింది.

యోగేశ్వర్ బువా
buwayogesh82@gmail.com

ఉత్తర ప్రత్యుత్తరాల చిరునామా: రూమ్ నంబర్ -1077, సూచనా భవన్, సీజీఓ కాంప్లెక్స్, న్యూఢిల్లీ - 110003

E-Mail: response-nis@pib.gov.in

సంక్షిప్త సమాచారం

పిఎం విశ్వకర్మ పథకం

మూడు సంవత్సరాల "ఆత్మ గౌరవం, సామర్థ్యం, సుసంపన్నత" 30 లక్షల మంది వృత్తి కళాకారుల నమోదు







దేశవ్యాప్తంగా వివిధ వృత్తుల్లో జీవనం సాగిస్తున్న వృత్తి కళాకారుల ఆత్మగౌరవం కాపాడటం, వారి సామర్థ్యాలు వెలికి తెచ్చి సుసంపన్నతకు మార్గం వేయడం లక్ష్యంగా ప్రారంభించిన ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంలో భాగంగా తొలి మూడు సంవత్సరాల కాలంలోనే 30 లక్షల మంది వృత్తి కళాకారులు నమోదు కాగా వారికి ప్రభుత్వం అవసరమైన మద్దతు అందించింది. 2023 సెప్టెంబర్ 17వ తేదీన ప్రారంభించిన ఈ పథకం కింద సుమారు 24.50 లక్షల మందికి మౌలిక నైపుణ్య శిక్షణ అందించారు. ఇండియా పోస్ట్ ద్వారా వారికి పనిలో ఉపయోగపడే 18.15 లక్షల ఆధునిక సామగ్రి, పనిముట్లు (టూల్‌కిట్లు) అందచేశారు.

పిఎం విశ్వకర్మ పథకం మూడో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కోల్‌కతాలో జరిగిన ఒక సమావేశంలో కేంద్ర సూక్ష్మ (మైక్రో), చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రి (ఎంఎస్ఎంఇ) జితన్ రామ్ మాంఝి మాట్లాడుతూ 6.18 లక్షల మంది విశ్వకర్మ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రాయితీతో కూడిన 5% వార్షిక వడ్డీపై ఒక లక్ష రూపాయల వంతున రుణం మంజూరు చేశామని, ఈ రుణాల మొత్తం పరిమాణం రూ.5,297 కోట్లని తెలియచేశారు. పశ్చిమ బెంగాల్‌లో ఈ పథకం అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు (ఈ పథకాన్ని ఆ రాష్ట్రంలో మే 2026లో అమలు చేయడం జరిగింది), దీని కోసం 7 లక్షల మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు.

"ప్రాజెక్ట్ చీతా" అనంతరం ఇప్పుడు "ప్రాజెక్ట్ రైనో"

ప్రపంచంలోని ఖడ్గ మృగాల సంతతిలో సుమారు 80% అస్సాంలోనే ఉన్నాయి. ప్రపంచ ఖడ్గ మృగ దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ అస్సాంలోని కజిరంగా నేషనల్ పార్క్ లో అమలు పరుస్తున్న వేట నిరోధక చర్యలను ప్రశంసించారు. దేశ వ్యాప్తంగా ఖడ్గ మృగాల సంరక్షణ చర్యలను మరింత పటిష్టం చేసేందుకు "ప్రాజెక్ట్ రైనో" ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు.

ఈ "ప్రాజెక్ట్ రైనో"లో భాగంగా ఖడ్గ మృగాలకు ఆశ్రయంగా ఉన్న రాష్ట్రాల్లో వాటి సంరక్షణకు ఆర్థిక, సాంకేతిక సహాయం అందిస్తారు. రైనోల భద్రత, అవి నివశించే ప్రదేశాలను కాపాడటం, వాటి సంతతిని మెరుగుపరచడం, వాటి సంఖ్యను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండడం వంటి చర్యలు తీసుకుంటారు. బిహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో కూడా ఖడ్గ మృగాలు తమ నివాస ప్రాంతాలకు తిరిగి రావడం లేదా అవి నివశించే ప్రాంతాలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఉత్తర్ ప్రదేశ్ లోని దుధ్వాలో ఖడ్గ మృగాలను తిరిగి ప్రవేశపెట్టే చర్యలు కూడా విజయవంతం అయ్యాయి. వన్య ప్రాణుల సంరక్షణ పట్ల ప్రజల నిరంతర అంకిత భావం, మెరుగైన సంరక్షణ చర్యల ఫలితమే ఈ విజయాలని ఆయన ప్రశంసించారు.



విదేశీ ఉపాధి కోసం ఇప్పుడు దేశంలో నైపుణ్యాభివృద్ధి

యువతకు దేశంలో ఉపాధి అవకాశాలు విస్తరించడమే కాదు... విదేశాల్లో అందుబాటులో ఉన్న అవకాశాలు అందిపుచ్చుకునేందుకు అవసరమైన నైపుణ్యాల కల్పనతో వారిని ప్రభుత్వం సంసిద్ధులను చేస్తోంది. ప్రపంచంలోని సుమారు 20 దేశాల అవసరాలకు దీటైన ప్రత్యేక నైపుణ్యాలను అనుసంధానం చేసే ప్రక్రియను నైపుణ్యాభివృద్ధి, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మంత్రిత్వ శాఖ (ఎంఎస్‌డిఇ) చేపట్టింది.

విదేశాల్లో నివసిస్తున్న భారతీయుల సంఖ్య 1.85 కోట్లకు చేరిందని 2026 సంవత్సరం మే నెలలో నీతి ఆయోగ్ విడుదల చేసిన ఒక కార్యాచరణ పత్రం తెలియచేసింది. ఆస్ట్రేలియా, డెన్మార్క్, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, ఖతార్, సింగపూర్, యుఏఇ.. సహా ఎనిమిది దేశాలతో ఎంఎస్‌డిఇ నైపుణ్య, శిక్షణ సహకార ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇది కాకుండా విదేశాంగ మంత్రిత్వ శాఖ సంతకాలు చేసిన 22 వలస, మొబిలిటీ ఒప్పందాల్లో నైపుణ్యాభివృద్ధికి చెందిన ప్రత్యేక నిబంధనలున్నాయి.



''మై భారత్''తో 3 కోట్ల మంది యువత అనుసంధానం

భాగస్వామ్యానికి బలమైన నిబద్ధత

యువతను భాగస్వాములను చేయడం లక్ష్యంగా ప్రవేశపెట్టిన అతి పెద్ద వేదికల్లో ఒకటైన "మై భారత్" (https://mybharat.gov.in/) కార్యక్రమంలో మూడు సంవత్సరాల కన్నా తక్కువ సమయంలో 3 కోట్ల మందికి పైగా యువత చేరారు. నాయకత్వం, ప్రయోగాత్మక అభ్యాసం, స్వచ్ఛంద సేవ, పౌర భాగస్వామ్యం, దేశ నిర్మాణం సంబంధిత అవకాశాల్లో యువత భాగస్వామ్యం పెరుగుతోందనేందుకు ఈ విజయం దర్పణం పడుతోంది. 2023 అక్టోబర్ 31వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ "మై భారత్" కార్యక్రమం ప్రారంభించారు. దీనిలో భాగంగా "వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2027" కార్యక్రమాన్ని "మై భారత్" ద్వారా నిర్వహిస్తున్నారు. తద్వారా తమ ఆలోచనలు, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, నవ కల్పనలు అందరితో పంచుకునే అవకాశం యువతకు కలుగుతోంది.



భారతీయ విద్యుత్తుతో నేపాల్‌కు వెలుగులు

"పారుగు వారు ప్రథమం" విధానంలో భాగంగా నేపాల్‌కు ప్రస్తుతం భారత్ రోజుకి 18 గంటల (అర్ధరాత్రి 12 గంటల నుంచి మర్నాడు సాయంత్రం 6 గంటల వరకు) విద్యుత్ సరఫరా అందిస్తోంది. భారత్, నేపాల్ దేశాల మధ్య దీర్ఘకాలిక ఇంధన సహకారాన్ని ఇది మరింత పటిష్టం చేస్తోంది.

విద్యుత్ మంత్రిత్వ శాఖ నేపాల్ విద్యుత్ సంస్థకు విద్యుత్ ఎగుమతిని సెప్టెంబర్ 13వ తేదీన ప్రారంభించింది. ఈ సరఫరా 2026 డిసెంబర్ 31 వరకు కొనసాగుతుంది. 2027 జనవరి నుంచి ఎంత పరిమాణంలో, ఎంత కాలం విద్యుత్ సరఫరా అవసరమవుతుందన్నది నిర్ధారించేందుకు 2026 డిసెంబర్ లో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. నేపాల్ లో ఇటీవల సంభవించిన చరిత్రలో కనివిని ఎరుగని వరద జీభత్సం కారణంగా విద్యుత్ మౌలిక వసతులన్నీ ధ్వంసమయ్యాయి. విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఉభయ దేశాల మధ్య ఏర్పడిన సహకార భాగస్వామ్యం కింద ముజఫర్‌పూర్-ధల్కేబార్ 400 కెవి డిసి లైన్ ద్వారా 600 మెగావాట్ల వరకు విద్యుత్ సరఫరా చేస్తారు. తనక్‌పూర్-మహేంద్రనగర్ 132 కెవి ఎస్/సి లైన్ ద్వారా 54 మెగావాట్ల వరకు విద్యుత్ సరఫరా చేస్తారు.



దేశంలో తొలి సారిగా సాయిల్ కార్బన్ చెల్లింపులు అందుకున్న రైతన్నలు


పంజాబ్, హరియాణా రాష్ట్రాలకు చెందిన రైతన్నలు పర్యావరణ, ప్రకృతి వనరులు సంరక్షించడం ద్వారా ఆర్థికంగా తాము లబ్ధి పొందేందుకు కొత్త వ్యవసాయ విధానాలు అనుసరించడం ప్రారంభించారు. భూసారాన్ని మెరుగు పరచడం లక్ష్యంగా చేపట్టిన ఈ ప్రత్యేక చొరవ కింద 2,500 మందికి పైగా రైతులు రూ.3,000 నుంచి రూ.15,000 మధ్యలో చెల్లింపులు అందుకున్నారు. దీని మొత్తం వ్యయం సుమారు రూ.2.9 కోట్లు ఉంటుంది. దేశంలో తొలిసారిగా ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని ఇప్పుడు ఏడు రాష్ట్రాలకు చెందిన 20 లక్షల హెక్టార్లకు పైగా భూమికి, 1,00,000 మందికి పైగా వ్యవసాయదారులకు విస్తరించారు.

పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో (లూధియానా) జరిగిన ఒక కార్యక్రమంలో తొలి చెల్లింపులు విడుదల చేశారు. 2019లో ప్రవేశపెట్టిన "గ్రో ఇండిగో"కు అనుబంధంగా ఉన్న "ఆది" కార్బన్ కార్యక్రమం ద్వారా రైతులు ఈ చెల్లింపులు అందుకున్నారు. 2019-2022 సంవత్సరాల మధ్య కాలంలో ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు ఉపయోగించిన "డైరెక్ట్ సీడెడ్ రైస్" (డిఎస్ఆర్) టెక్నిక్ ద్వారా వ్యవసాయ వ్యర్థాల పరిమాణం తగ్గి, వ్యవసాయ వ్యర్థాల నిర్వహణ సులభతరమైంది. ఈ విధానాల వల్ల 2,00,000 టన్నులకు పైగా వ్యవసాయ వ్యర్థాలు కాల్చడాన్ని నివారించగలిగినట్లు కార్యక్రమ నిర్వాహకుల ద్వారా తెలిసింది. తద్వారా సుమారు 1,000 టన్నుల హానికరమైన పిఎం 2.5 వ్యర్థాలు గాలిలో కలిసిపోవడాన్ని నివారించగలిగినట్లు పేర్కొన్నారు.



''జల్, జంగల్, జమీన్''నినాదమిచ్చిన గిరిజన పోరాట యోధుడు

కొమురం భీమ్



జననం: అక్టోబర్ 22, 1901
మరణం: అక్టోబర్ 8, 1940

సాహసం, త్యాగాలకు ప్రతీకగా కొమురం భీమ్ ప్రజల మనసుల్లో కలకాలం గుర్తుండిపోతారు. ''జల్, జంగల్, జమీన్'' (నీరు, అడవి, భూమి) అంటూ నినదించిన తొలి గిరిజన పోరాట యోధుడు ఆయన. ఇటు హైదరాబాద్ నిజాంకు, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆయన ఒంటరి పోరాటం చేపట్టారు. వారిపై గెరిల్లా పోరాటం చేశారు. గోండు తెగ వారు కొమురం భీమ్‌ను సుమారు భగవంతునిగానే ఆరాధిస్తారు. తిరుగుబాటు, ప్రతిఘటనలకు ప్రతీకగా నిలిచిన భీమ్ కోట్లాది మంది హృదయాలపై చెరగని ముద్ర వేశారు.


పాలకుల క్రౌర్యానికి, దోపిడీకి వ్యతిరేకంగా జీవిత పర్యంతం పోరాటం సాగించిన యోధుడు కొమురం భీమ్. నేటికీ గిరిజన తెగల వారు ఆయనను దేవునిగా ఆరాధిస్తారు. తెలంగాణలోని ప్రస్తుత కొమురం భీమ్ జిల్లాలో సంకేపల్లి గ్రామంలో గోండు తెగకు చెందిన గిరిజన కుటుంబంలో 1901 అక్టోబర్ 22వ తేదీన కొమురం భీమ్ జన్మించారు. ఇటు నిజాం పాలకుల, అటు బ్రిటిష్ పాలకుల అణచివేత విధానాలపై ఆయన అలుపెరుగని పోరాటం చేపట్టారు.

"జమీందారు" (భూస్వామి) చేస్తున్న దురాగతాలను వ్యతిరేకించిన భీమ్ తన గ్రామాన్ని బలవంతంగా విడిచిపెట్టాల్సి వచ్చింది. ఆ తర్వాత ఆయన అస్సాంలోని తేయాకు తోటలకు చేరారు. అక్కడ తేయాకు తోటల కార్మికుల కష్టాలు కళ్లారా చూశారు. అప్పుడే ఆయన తన చుట్టూ జరుగుతున్న పలు ఉద్యమాల నుంచి స్ఫూర్తిని పొందారు. చదవడం, రాయడం నేర్చుకున్నారు. వ్యవస్థీకృత పోరాటం ఒక్కటే అన్యాయాన్ని ఎదిరించే శక్తిమంతమైన ఆయుధమని గుర్తించారు. ప్రజలందరినీ మేల్కొలిపి, ఐక్యం చేయాలన్న సంకల్పంతో ఆయన తిరిగి తన గ్రామానికి చేరారు.

1926 నుంచి 1940 సంవత్సరాల మధ్య కాలంలో నిజాం పాలనకు వ్యతిరేకంగా మడమ తిప్పని గెరిల్లా పోరాటం సాగించారు. తన సైనికులకు విల్లులు, బాణాలు, బల్లాలను మించిన ఆయుధాలు అందించారు. సాంప్రదాయిక ఆయుధాలతోనే పోరాటం చేస్తున్నప్పటికీ వారు తగినంత సంఖ్యలో ఆధునిక ఆయుధాలున్న నిజాం సేనలను వీటుగా ఎదుర్కొగలిగారు. భీమ్ గ్రామ గ్రామానికి వెళ్లి తమపై జరుగుతున్న దురాగతాలకు వ్యతిరేకంగా ఉద్యమించేలా ప్రజలను కూడగట్టారు. గ్రామాల్లో పన్నులు వసూలు చేసేందుకు నిజాం సేనలు గ్రామాలకు వచ్చిన పలు సందర్భాల్లో భీమ్, ఆయన సైన్యం వారిని తరిమి కొట్టారు. అల్లూరి సీతారామరాజు ప్రభావం ఆయనపై పడిందని అందరూ విశ్వసిస్తూ ఉంటారు. 1940 అక్టోబర్ 8వ తేదీన అశ్వినీ పూర్ణిమ రోజున దేశ రక్షణ సంకల్పంతో సాహసోపేతమైన పోరాటం చేస్తున్న సమయంలో నిజాం సేనలు ఆయనను మోసపూరితమైన విధానాలతో తుదముట్టించాయి. 2016వ సంవత్సరంలో ఆసిఫాబాద్ జిల్లాకు కొమురం భీమ్ జిల్లాగా నామకరణం చేశారు. అక్కడ ఒక స్మారకం, కొమురం భీమ్ మ్యూజియం ఏర్పాటు చేశారు. ప్రతీ ఏడాది ఆశ్వయుజ పూర్ణిమ నాడు గోండు తెగ వారు భీమ్ వర్ధంతిగా పాటిస్తారు. 1940 సంవత్సరంలో కొమురం భీమ్ అశువులు బాసిన ప్రదేశం జోడేఘాట్‌లో ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తూ ఉంటారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2025 అక్టోబర్ 26వ తేదీన ప్రసారమైన "మన్ కీ బాత్" 127వ ఎపిసోడ్ లో కొమురం భీమ్ కు నివాళి అర్పించారు. నేను ఈ రోజు కొమురం భీమ్ అనే ఒక అత్యున్నత వ్యక్తిత్వం గల మనిషి గురించి మాట్లాడుతున్నాను. అక్టోబర్ 22వ తేదీన ఆయన జయంతిని పాటిస్తారు. కొమురం భీమ్ ఎక్కువ కాలం జీవించలేదు. కేవలం 40 సంవత్సరాలు మాత్రమే జీవించినా ఆయన తన జీవితకాలంలో కోట్లాది మంది ప్రజలు ప్రత్యేకించి గిరిజన తెగల ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారు. నిజాంకు వ్యతిరేక పోరాటం సాగించే వారిలో నూతన శక్తిని నింపారు. నిజాం పాలనకు ప్రధాన సవాలుగా నిలిచారు. 1940 సంవత్సరంలో నిజాం సేనలు ఆయనను తుదముట్టించాయి. ఆయన జీవితం నుంచి వీలైనంత ఎక్కువగా నేర్చుకోవాలని నేను యువతను కోరుతున్నాను అన్నారు. "కొమురం భీమ్ కి నమ్ర శ్రద్ధాంజలి. ఆయన ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచి ఉంటారు" అని అంజలి ఘటించారు. "కొమురం భీమ్‌జీకి వినయపూర్వక శ్రద్ధాంజలి. ఆయన ఎప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచి ఉంటారు" అన్నది ఆయన మాటల సారాంశం. ●

"దృఢ సంకల్పం, నిరాడంబరతల మేలిమి సంగమం శ్రీ అశోక్ సింఘాల్‌జీ వ్యక్తిత్వం"



నరేంద్ర మోదీ
ప్రధానమంత్రి

అశోక్ సింఘాల్ జయంతిని పురస్కరించుకుని సెప్టెంబర్ 27వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఘన నివాళి అర్పించారు. సామాజిక ఐక్యత పట్ల ఆయనకు గల దృఢమైన కట్టుబాటు, నిరాడంబరత, చెక్కు చెదరని అంకిత భావాలను గుర్తు చేసుకున్నారు. అశోక్ సింఘాల్ శతజయంతి వేడుకలు ప్రారంభం కావడం ఈ సంవత్సరం ప్రత్యేకత. ఈ సందర్భంగా సింఘాల్ జీవితం, ఆదర్శాలు, అలుపెరుగని సంస్థాగత నిర్మాణ కౌశలాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన ఒక వ్యాసం రచించారు.

"వృక్ష కబహుఁ నహిఁ ఫల భఖే, నదీ న సంచే నీర। పరమార్థ కే కారనే, సాధున ధరా శరీర।"
"వృక్ష కబహూ నహి ఫల్ భఖే, నదీ న సంచై నీర్, పరమార్థ్ కే కర్‌నే, సాధున్ ధరా శరీర్ " అనే ఒక అద్భుతమైన ప్రాచీన నానుడి ఉంది. వృక్షాలు తమ ఫలాలు తామే ఆరగించవు, నదులు నీటిని తమలోనే ఉంచుకోవు. ఆ రెండూ ఇతరుల ప్రయోజనం కోసమే మనుగడ సాగిస్తాయన్నది దాని అర్థం. జీవితాన్ని తమ చుట్టూ ఉన్న వారి సంక్షేమం కోసం అంకితం చేసిన వారే వ్యక్తిగత విజయాల కన్నా మరింత అర్థవంతమైన జీవితాన్ని పొందగలుగుతారని మన ప్రాచీన రుషులు, సాధుసంతులు బోధించారు. అదే స్ఫూర్తి అణువణువునా నిలకడగా ప్రతిబింబించిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే ఆయనే శ్రీ అశోక్ సింఘాల్‌జీ.

అటు ఆధ్యాత్మికత, ఇటు సాంస్కృతిక చైతన్యం, దశాబ్దాల సువ్యవస్థీకృత సంస్థా నిర్మాణం... అన్నీ ఒకే సమయంలో సాగించిన అద్భుత వ్యక్తిత్వం గల ఆయన శత జయంతి వేడుకలు సెప్టెంబర్ 27 నుంచి మనం నిర్వహించుకుంటున్నాం.

అశోక్ సింఘాల్‌జీతో పలుమార్లు సంభాషించి ఆయన వాత్సల్యాన్ని అందుకునే అవకాశం నాకు కలగడం ప్రత్యేక గౌరవంగా భావిస్తున్నాను. అలాంటి తొలి సందర్భం 1981లో ఎదురైంది. అప్పటికీ ఒక సాధారణ కార్యకర్త అయిన నాకు సంస్థాగత పనులు అప్పగించారు. ఆయన స్వయంగా తన చేత్తో రాసిన లేఖ నాకు అందింది. సహజసిద్ధంగానే అది నా జీవితంలో విశిష్టమైన సందర్భం. త్వరలో నిర్వహించబోయే ఒక కార్యక్రమం గురించి ఆయన ప్రస్తావించి దానికి నేను చేయాల్సిన కొన్ని పనులను తెలియచేశారు.

కొన్ని దశాబ్దాల పాటు ఆయన శ్రమ అనేది ఎరుగని రీతిలో రేయింబవళ్లు పని చేయడం నేను చూశాను. ఆయన అప్పుడప్పుడూ సుదీర్ఘ ప్రయాణాలు చేస్తూ ఉండేవారు. వాటిలో తరచుగా అనేక కష్టనష్టాలకోర్చి తిరిగిన మారుమూల ప్రాంతాలు కూడా ఉన్నాయి. ప్రత్యేకించి గుజరాత్ లోని గిరిజన ప్రాంతాలను సందర్శించడం ఆయన ఇష్టపడే వారు. సమాజంలో చిట్టచివరన ఉన్న వారి కోసం ఏమి చేయగలమని ఆయన మనస్సు ఉత్సాహంగా, నిరంతరం ఆలోచిస్తూ ఉండేది. దేశంలో ఎక్కడైనా ఏదైనా ప్రకృతి వైపరీత్యం సంభవించినప్పుడు మొట్టమొదట ఆ

అశోక్ సింఘాల్ జీతో సంభాషించే ఎన్నో అవకాశాలు కలగడం, ఆయన ఆదరణ పొందడం నాకు లభించిన అదృష్టంగా భావిస్తున్నాను.

ప్రధానమంత్రి వ్యాసం చదివేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.



ప్రయాగ్‌రాజ్‌లో పెరిగిన అశోక్ సింఘాల్‌జీ తరచుగా సంగమం గట్టుపై కూర్చుని గంటలపాటు గడిపేవారు. ఆయన నది పట్ల సహజసిద్ధమైన ఆత్మీయత ఏర్పరచుకున్నారు. ఆ ప్రాంతంలోని సాధు సంతులు, ఋషులు, ఆ ప్రాంతాన్ని సందర్శించే ప్రజలతో లోతైన బంధం నిర్మించుకున్నారు.

ప్రాంతాన్ని చేరుకున్న వారిలో సింఘాల్ ఒకరుగా ఉండే వారు. లేదా బాధితులకు సహాయం చేసే విషయంలో నిరంతరం కార్యకర్తలకు మార్గదర్శకం చేస్తూ ఉండే వారు. 2001 సంవత్సరంలో ఏర్పడిన కచ్ భూకంపం అనంతరం ఆయనతో కలిసి పని చేసిన వ్యక్తిగత అనుభవం నాకుంది.

ఇతరుల పట్ల కరుణ, ఆదరణ అశోక్ జీకి చిన్నతనం నుంచే అలవడ్డాయి. ఆయన ఎంతో ప్రముఖ, సుసంపన్న కుటుంబ మూలాలు కలిగి ఉన్నారు. ఆయన తండ్రి శ్రీ మహావీర్‌జీ చక్కని పాలనా దక్షుడుగా సుప్రసిద్ధుడు. ఆయన సోదరుల్లో ఒకరైన శ్రీ బి.పి.సింఘాల్‌జీ మొదట పోలీస్ ఆఫీసర్‌గా పని చేసి, ఆ తర్వాత పార్లమెంట్ సభ్యుడుగా కూడా ఎన్నికయ్యారు. ఆయన మరో సోదరుడు శ్రీ వి.పి.సింఘాల్‌జీ త్రిపుర రాష్ట్రం ఏర్పడిన తొలి రోజుల్లో ఆ రాష్ట్రానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కూడా పని చేశారు. ఇతర కుటుంబ సభ్యులు వ్యాపారంలోను, వ్యవసాయంలోను కూడా రాణించారు. కాని అశోక్‌జీ మాత్రం భిన్నమైన మార్గం వైపు ఆకర్షితులయ్యారు. భారతదేశానికి పునర్ వైభవం తీసుకురావడం, భరతమాత పుత్రులకు వెలుగులు అందించడంపై దృష్టి పెట్టారు. ప్రయాగ్‌రాజ్‌లో పెరిగిన అశోక్ జీ సంగమ తీరంలో గంటల తరబడి కూర్చునేవారు. ఆ నది ఆయనని సహజంగానే ఆకర్షించింది. దానికి తోడు ఆ ప్రాంతాన్ని సందర్శిస్తున్న సాధు సంతులు, సాధారణ భక్తుల పట్ల ఆసక్తి ప్రదర్శించే వారు. భారత సాంస్కృతిక విలువలపై అవగాహన ఏర్పడేందుకు, సమాజం కోసం ఏదైనా చేయాలనే లక్ష్యం పటిష్టమయ్యేందుకు అది దోహదపడింది. ఇతరుల కోసం జీవించాలన్న ఆకాంక్ష ఆయనను ఆర్ఎస్ఎస్ వైపు నడిపించింది. తనకు అప్పగించిన ప్రతీ ఒక్క బాధ్యతను సంపూర్ణ ఉత్సాహం, క్రమశిక్షణ, విధి నిర్వహణ పట్ల అకుంఠిత దీక్షతో నిర్వహించే వారు.

శ్రీ అశోక్ సింఘాల్‌జీ పట్టుదల, కఠోర శ్రమతో సంస్థలను నిర్మించే వారు. చుట్టుప్రక్కల వారందరినీ అయస్కాంతంలా ఆకర్షించగల చక్కని కంఠధ్వని, వాగ్ధాటి ఆయనకున్నాయి. తోటి కార్యకర్తల పట్ల ఆయన తీసుకునే జాగ్రత్త ప్రత్యేకంగా ప్రశంసనీయమైనది. ఆయనతో పరిచయం ఏర్పడిన ఎవరైనా ఆయన నిరాడంబరత చూసి విస్తుపోయేవారు. సంత్ సమాజంతో ఆయన లోతైన అనుబంధం ఏర్పరచుకునే వారు. దేశవ్యాప్తంగా ఉన్న సాధు సంతుల పట్ల అసాధారణ గౌరవం ప్రదర్శించేవారు. ఆయన మాట్లాడే తీరును వారు గౌరవించే వారు. ఆయన మాటలు ఎంతో గౌరవంతో వినేవారు.

అశోక్ సింఘాల్‌జీ అద్వితీయ వ్యక్తిత్వాన్ని తెలియచేసే రెండు సంఘటనలు నా మదిలో మెదులుతున్నాయి. స్వామి వివేకానందుని చికాగో ప్రసంగం 100వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విశ్వ హిందూ పరిషత్ 1993 సంవత్సరంలో అమెరికాలో ఒక సదస్సు నిర్వహించింది. విదేశీ గెడ్డపై అలాంటి





నేడు అయోధ్యలో అద్భుతమైన రామ మందిరం వచ్చిందంటే దాన్ని సాధ్యం చేసేందుకు స్వార్థ రహితంగా అంకితమైన ఆయన వంటి ఎందరో మహామహులే కారణం.

సదస్సుకు ఆతిథ్యం ఇవ్వడంలో ప్రదర్శించిన దార్శనికత, పటిష్ఠమైన ప్రణాళిక; విభిన్న రంగాల ప్రముఖులను ఒకే వేదిక పైకి తీసుకురావడానికి చేసిన కృషి అశోక్ జీ నిర్వహణా సామర్థ్యాలను, ఆయనలోని పరిణతిని వెలుగులోకి తెచ్చాయి.

అలాంటిదే మరో సంఘటన 2000 సంవత్సరంలో జరిగింది. ఆ సంవత్సరంలో ట్రినిడాడ్, టుబాగోలోని పోర్ట్ ఆఫ్ స్పెయిన్ లో ప్రపంచ హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఆ సమావేశంలో ఆయన పాల్గొనడం ప్రతినిధుల్లో ఎంత ఉత్సుకతను రేకెత్తించిందో నేను స్వయంగా చూడగలిగాను. ఆ సమావేశంలో నా ప్రసంగం పూర్తయిన అనంతరం నాపై ఆయన కురిపించిన ప్రశంసలు నన్ను కదిలింపచేసిన ప్రత్యేకమైన అనుభవం. అంతే కాదు... ఆయన అందించే ప్రోత్సాహం ప్రతీ కార్యకర్తలోనూ ఎంత శక్తిని నింపుతాయో కూడా నేను స్వయంగా వీక్షించాను.

రామ్ జన్మభూమి మహోద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్ర గురించి ప్రస్తావించకుండా శ్రీ అశోక్ సింఘాల్‌జీ గురించి చెప్పడం పూర్తి కాదు. 1991లో జరిగిన బోట్‌క్లబ్ ర్యాలీని ఎవరు మరచిపోగలరు? అలాగే ఉద్యమం పతాక స్థాయిలో ఉన్న సమయంలో తీవ్రంగా గాయపడి, రక్తమోడుతున్న అశోక్ జీ చిత్రాన్ని ఎవరి కళ్ల ముందు కదలాడకుండా ఉంటుంది? నేడు అయోధ్యలో అద్భుతమైన రామ మందిరం వెలిసిందంటే... దాన్ని సాకారం చేసేందుకు నిస్వార్థంగా అంకితం అయిపోయిన అశోక్ జీ వంటి ప్రముఖుల కృషే కారణం. అయోధ్యలో రామ మందిరం రూపు దిద్దుకోవడాన్ని చూసి ఆయన అమితానందం పొంది ఉండేవారు.

అశోక్ సింఘాల్‌జీకి ఆలోచనలో స్పష్టత ఉండేది. మన సమాజం సామరస్యంతో విలసిల్లాలని, సహోదర భావం పునఃప్రతిష్ఠితం కావాలన్న ఆకాంక్ష ఆయన విశ్వాసంలో స్పష్టంగా కనిపించేది. ఆయన సామాజిక ఐక్యత, సమానత్వ పటిష్ఠత కోసం ఆయన కృషి చేశారు. సమాజంలో ఎలాంటి భేద భావాలు ఉండరాదని, ప్రతీ ఒక్కరికీ సమానమైన గౌరవం దక్కాలని ఆయన దృఢంగా విశ్వసించే వారు. బిహార్ లో విశ్వ హిందూ పరిషత్ కు చెందిన అట్టడుగు వర్గాల కార్యకర్త శ్రీ కామేశ్వర్ చౌపాల్ జీ రామమందిర నిర్మాణానికి తొలి ఇటుక వేయాలన్నది ఆయన ఆలోచనే. అలాగే కాశీ సంసద్‌లో డోమ్ రాజాను సత్కరించాలని భావించి, వివిధ సామాజిక కార్యక్రమాల్లో ఆయనతో కలిసి పని చేశారు.

దేశ నిర్మాణాన్ని మినహాయిస్తే మరో రెండు అంశాల పట్ల శ్రీ అశోక్ సింఘాల్ జీ అమిత శ్రద్ధ వహించేవారు. ఒకటి విద్య, రెండోది సంగీతం. శ్రీ అశోక్ సింఘాల్ జీ జీవితంలో కాశీ కీలక పాత్ర పోషించడం వారణాసి ఎంపీగా నేను గర్వకారణంగా భావిస్తున్నాను. ఆయన బిహెచ్‌యులో విద్య అభ్యసించారు. ఒక మంచి విద్యార్థిగా పేరు గడించారు. మారుమూల ప్రాంతాల్లోను... ప్రత్యేకించి గిరిజన ప్రాంతాల్లోను మౌలిక విద్యను విస్తరించేందుకు కృషి చేసిన 'ఏకాల్ విద్యాలయ' కార్యక్రమంతో ఆయన సన్నిహితంగా పని చేశారు. ఆయన ఎంతో విస్తృతంగా పుస్తక పఠనం చేసేవారు. అలాగే ఆయన మంచి శ్రోతగా కూడా పేరొందారు. వీలైనంత ఎక్కువగా చదవాలని ఆయన యువ కార్యకర్తలకు చెబుతూ ఉండేవారు.

అశోక్ సింఘాల్ జీ గురించి సన్నిహితంగా తెలిసిన వారికి ఆయన ఎంత చక్కగా పాడగలరో కూడా తెలుసు. నాగపూర్ లో ఆయన ఆలపించిన 'ఏకాల్ గీత్' ప్రతీ ఒక్కరినీ ఎంతగా మంత్ర ముగ్ధులను చేసిందో, తద్వారా సమావేశానికి ఎంత చక్కగా నాంది పలికిందో నాకు గుర్తుంది. 2015వ సంవత్సరంలో తన 90వ జన్మదినం సందర్భంగా ఆయన ఆలపించిన "हे मातृभूमि मेरी, हे पितृभूमि मेरी" "హే మాతృభూమి మేరీ, హే పితృభూమి మేరీ" గీతానికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రసారమైంది.

సింఘాల్‌జీ జయంతి సందర్భంగా మరింత ఎక్కువ మంది యువత ఆయన గొప్పతనాన్ని తెలుసుకునేలా చేయాలని మనం సంకల్పించుకుందాం. దేశం గురించి, ప్రజల గురించి ఆయన కన్న కలలు సాకారం కావాలని మనం తిరిగి ప్రతిన బూనుదాం.

జాతీయ ఐక్యతా దినోత్సవ లక్ష్యం

ముఖపత్ర కథనం

ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్

సాంస్కృతిక సమగ్రత నుంచి వ్యవస్థల ఏకీకరణ దాకా



ఏ దేశమైనా.. సమాజమైనా పురోగమన పథంలో సాగాలంటే ఐక్యతే బలమైన పునాది. దేశ సమగ్రత సురక్షితంగా ఉండాలంటే ఐక్యత అవశ్యం. వికసిత భారత్ లక్ష్య సాధనకు ఐక్యత అత్యంత కీలకం. ఈ వాస్తవాన్ని గ్రహించారు కాబట్టే, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2015 అక్టోబరు 31న... అంటే- సర్దార్ పటేల్ జయంతి నాడు గుజరాత్‌లోని పవిత్ర కేవడియా ప్రాంతం నుంచి 'ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్'కు శ్రీకారం చుట్టారు. దేశ పౌరుల మధ్య భాష, సంస్కృతి, సంప్రదాయాల ఆదానప్రదాన సౌలభ్యం ధ్యేయంగా మొదలైన ఈ కార్యక్రమం, గడచిన దశాబ్ద కాలంలో సుపరిపాలనకు ఆత్మగా రూపాంతరం చెందింది. ఆనాడు 550కి పైగా సంస్థానాలను ఏకం చేయడంలో సర్దార్ పటేల్‌కు స్ఫూర్తినిచ్చిన ఈ దృక్పథమే నేడు పన్ను విధానం, రేషన్ పంపిణీ, పింఛన్లు, రాజ్యాంగం, పరీక్షలు, పరిశోధనల.. వంటి అనేకానేక రంగాలలో "ఒకే దేశం - ఒకే వ్యవస్థ" దిశగా వివిధ కార్యక్రమాలకు మూలస్తంభంగా నిలుస్తోంది.

ఈ ఏడాది అక్టోబర్ 31న జాతీయ ఐక్యతా దినోత్సవం నాడు సర్దార్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని దేశం రెండేళ్ల పాటు జాతీయ స్మరణోత్సవాల నిర్వహణకు శ్రీకారం చుడుతోంది. ఈ సందర్భంగా సాంస్కృతిక ఏకీకరణలో పాదుకున్న 'ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్' మంత్రం విధాన రూపకల్పన, పౌర జీవన సౌలభ్యానికి పునాదిగా మారిన తీరును పరిశీలిద్దాం

ఉత్తరప్రదేశ్ నివాసి బృందావన్ చౌరాసియా కుటుంబంలో ఐదుగురు సభ్యులున్నారు. వారికి ఓ చౌక ధరల దుకాణంతో ముడిపడిన రేషన్ కార్డు ఉంది. ప్రతినెలా ఆ దుకాణం నుంచే వారు రేషన్ సరకులు తెచ్చుకుంటారు. అయితే, తానిప్పుడు 'ఒకే దేశం – ఒకే రేషన్ కార్డు' పథకం లబ్ధిదారుగా దేశంలోని ఏ దుకాణంలోనైనా రేషన్ పొందుతున్నానని ఆయన చెప్పారు. ఈ సౌలభ్యం కల్పించినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, తన కుటుంబంలో ఐదుగురు సభ్యులకు కలిపి ఇలాంటి కార్డే ఉందని వలస కార్మికుడు కృష్ణకుమార్ మౌర్య చెబుతున్నారు. కానీ, ఈ కార్డు ద్వారా దేశంలో ఎక్కడున్నా ప్రతినెలా తనవంతు బియ్యం, గోధుమలు అందుకుంటున్నానని తెలిపారు. 'ఒకే దేశం – ఒకే రేషన్ కార్డు' పథకం ఈ విధంగా తనకెంతో మేలు చేకూర్చిందంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ పథకం వలస కార్మికులకు ఒక వరంలా మారి, జీవనాధారంగా నిలుస్తోంది. ఇప్పుడు ప్రతి రేషన్ కార్డుదారు దేశంలోని ఏ ప్రాంతంలోనైనా, ఏ చౌకధరల దుకాణంలోనైనా ఆహార ధాన్యాలను సులభంగా పొందవచ్చు.

అనేక రాష్ట్రాలు - ఒకే దేశం
అనేక విశ్వాసాలు - ఒకే లక్ష్యం
అనేక మాండలికాలు - ఒకే స్వరం
అనేక భాషలు - ఒకే భావ వ్యక్తీకరణ
అనేక రంగులు - ఒకే జెండా
అనేక ఆచారాలు - ఒకే సంస్కృతి
అనేక జీవనోపాధులు - ఒకే సంకల్పం
అనేక మార్గాలు - ఒకే గమ్యం
అనేక వదనాలు - ఒకే చిరునవ్వు
అనేక సమాజాలు - ఒకే భారత్..
ఇదే దేశ ప్రగతి ప్రస్థానం.

పౌరులందరికీ ఆహార భద్రత కల్పన లక్ష్యంగా 2019లో ఆహార భద్రత చట్టంలో భాగంగా ప్రభుత్వం ప్రారంభించిన ఈ పథకం వల్లనే నేటి రూపాంతరీకరణ సాధ్యమైంది. మొబైల్ నంబరు మారకుండా నెట్‌వర్క్ మార్పిడి తరహాలో ఈ పథకం అమలవుతుంది. ఆ మేరకు లబ్ధిదారులు కొత్త కార్డుతో నిమిత్తం లేకుండా దేశంలో ఎక్కడైనా, ఏ దుకాణంలోనైనా తమ రేషన్ కోటా పొందవచ్చు. ఆధార్‌తో అన్ని రేషన్ కార్డుల అనుసంధానం, చౌకధరల దుకాణాల్లో 'ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్' (ఇ-పీఓఎస్) యంత్రాల ఏర్పాటు ద్వారా ఈ పరిణామాత్మక మార్పు సాకారమైంది. జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లే లక్షలాది పేదల కోసం ఈ పథకాన్ని ప్రత్యేకంగా రూపొందించారు. తద్వారా వారెక్కడున్నా, సొంత రాష్ట్రం తరహాలోనే తమ హక్కును వినియోగించుకోవచ్చు. బృందావన్ చౌరాసియా, కృష్ణకుమార్ మౌర్య వంటి లక్షలాది వలస కార్మికులు, హస్తకళాకారులు, చిన్నతరహా శ్రామికులకు ఈ పథకంతో గౌరవం, భరోసా లభించాయి. గడచిన దశాబ్దంలో చెల్లాచెదరుగా ఉన్న వ్యవస్థలను భారత్ ఏకీకృతం చేస్తున్న తీరుకు ఇదొక ఉదాహరణ మాత్రమే.

"భిన్నత్వంలో ఏకత్వం' భావనను ఆచరించడంలో మన సామర్థ్యం నిరంతర పరీక్షకు గురవుతూనే ఉంటుంది. కానీ, పరిస్థితులు ఎలాంటివైనా ఆ పరీక్షలో మనం నెగ్గితీరాలి" అని మహాత్మాగాంధీ తరచూ చెప్పేవారు. ఈ స్ఫూర్తి సాకారం దిశగా 12 ఏళ్ల నుంచీ భారత్ ప్రతి అడుగులోనూ విజయం సాధించింది. ప్రభుత్వం తన విధానాలు, నిర్ణయాల ద్వారా 'ఏక్ భారత్' స్ఫూర్తిని సదా బలోపేతం చేసుకుంటూ వస్తోంది. 'ఒకే దేశం-ఒకే గుర్తింపు' (ఆధార్), 'ఒకే దేశం-ఒకే పన్ను' (జీఎస్‌టీ), 'ఒకే దేశం-ఒకే విద్యుత్ గ్రిడ్', 'ఒకే దేశం-ఒకే రేషన్ కార్డు', 'ఒకే దేశం-ఒకే ఆరోగ్య బీమా'.. వంటి సమగ్ర విధానాలు నేడు యావద్దేశాన్ని ఏకం చేశాయి. ఈ నేపథ్యంలో భారత ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' దిశగా దేశం ఇప్పుడు పురోగమిస్తోంది. అలాగే, 'ఒకే దేశం-ఒకే పౌర స్మృతి'.. అంటే– లౌకిక పౌర స్మృతి దిశగానూ పయనిస్తోంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎర్రకోట బురుజుల నుంచి ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు. సర్దార్ పటేల్ ఆచరించిన సామాజిక ఐక్యతా దృక్పథ స్ఫూర్తి దీనికి మూలం. వివిధ సామాజిక వర్గాల మధ్య వివక్ష సంబంధిత సమస్యలను రూపుమాపడంతోపాటు దేశ ఐక్యతను మరింత పటిష్ఠం చేయడానికి ఇది దోహదం చేస్తుంది.

ప్రజా సంక్షేమ విధానంగా రూపుదిద్దుకున్న ఒక భావన

దేశంలోని సుమారు 550 సంస్థానాలను దృఢ సంకల్పం, దౌత్య నైపుణ్యంతో ఏకం చేసి, ఆధునిక భారతావనికి రూపమిచ్చిన సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా 2015 అక్టోబరు 31న 'జాతీయ సమైక్యతా దినోత్సవం' నిర్వహణలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'ఏక్ భారత్–శ్రేష్ఠ భారత్'కు శ్రీకారం చుట్టారు. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, కేంద్ర మంత్రిత్వ శాఖలు, విద్యాసంస్థలు, ప్రజల మధ్య భాష, సాహిత్యం, సంస్కృతి, సంప్రదాయాల నిరంతర ప్రత్యక్ష ఆదానప్రదాన ప్రక్రియను ప్రవేశపెట్టడం ద్వారా దేశ ఐక్యత, సమగ్రతలను మరింత బలోపేతం చేయడమే దీని ప్రధాన లక్ష్యం.


> **ఏ సమాజ శక్తిసామర్థ్యాలకైనా దాని ఐక్యతే పునాది. అందుకే, బలమైన దేశాన్ని అభిలషించే వారు ఈ ఐక్యతా స్ఫూర్తిని అభినందించడమే కాకుండా దాని కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తారు. ఆ మేరకు దేశ ఐక్యత, సమగ్రతల పరిరక్షణ మనందరి సమష్టి బాధ్యత.**
>
> *– నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

ఈ దిశగా కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన సాంస్కృతిక పర్యటనలు, భాషా శిబిరాలు, విద్యార్థి–ఉపాధ్యాయ ఆదానప్రదానం సహా ఉత్సవాల నిర్వహణ కోసం ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతాన్ని మరొక ప్రాంతంతో జత కలిపారు. దీనివల్ల తమిళనాడు విద్యార్థికి పంజాబ్ సంప్రదాయాల అనుభూతి చేరువైంది. అస్సాం యువకుడికి గుజరాత్ 'గర్బా' నృత్యంతో పరిచయం సహా ఆ ప్రాంత ప్రత్యేకతను అతడు ఆస్వాదించగలిగాడు. పాఠశాలలు, కళాశాలల స్థాయిలో వ్యాస రచన, క్విజ్ పోటీలు, సాంస్కృతికోత్సవాలు కూడా ఈ కార్యక్రమంలో అంతర్భాగమయ్యాయి. ఇవన్నీ 'భిన్నత్వంలో ఏకత్వం' భావనను పాఠ్యపుస్తకాలకు పరిమితం చేయకుండా విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవంగా మార్చాయి. ఈ కార్యక్రమానికి క్రమేణా మరిన్ని కోణాలను జోడించారు. తదనుగుణంగా దేశంలో స్థానిక సంస్కృతి, హస్తకళలను ప్రోత్సహించేందుకు 'పర్యటన పర్వం', విశ్వవిద్యాలయాల్లో 'మాతృభాషా గౌరవం' వంటి కార్యక్రమాలు నిర్వహించారు. మరోవైపు ప్రభుత్వ పథకాలలో వివిధ భాషలు, మాండలికాలకు స్థానమివ్వడం వంటి చర్యలు చేపట్టారు. ఒకే భాషను లేదా సంస్కృతిని రుద్దడం ద్వారా కాకుండా వైవిధ్య స్వీకరణతోనే ఐక్యత సిద్ధిస్తుందన్న దృఢ విశ్వాసమే ఈ కృషికి తోడ్పడింది. వివిధ సంస్థానాల ప్రత్యేక గుర్తింపును నిలపడంతోపాటు వాటిని ఒకే జెండా కింద ఏకం చేసిన సర్దార్ పటేల్ విధానమే దీనికి స్ఫూర్తి.

ఓ సాంస్కృతిక ప్రయోగంగా మొదలైన ఈ ప్రక్రియ క్రమేణా విస్తృత జీవన దృక్పథంగా రూపొందింది. భారతీయులమనే సామూహిక గుర్తింపు మనకు లభిస్తుండగా– రాష్ట్రం, భాష లేదా నేపథ్యంతో నిమిత్తం లేకుండా పౌరులందరికీ సమాన పాలన వ్యవస్థ ఉండాలనే భావన దీనికి పునాదిగా నిలిచింది. తత్ఫలితంగా అనంతర కాలంలో ఈ దృక్పథం సమూల కీలక సంస్కరణలకు బాటలు వేసింది.



నాలుగు మూలస్తంభాలపై
భారత్ ఐక్యత



సాంస్కృతిక ఐక్యత
వేల ఏళ్లుగా కొనసాగుతున్న భారత ప్రాచీన సాంస్కృతిక సంప్రదాయాలు, పుణ్యక్షేత్రాలు, పండుగలు, యోగా, సాంస్కృతిక ఆదానప్రదానాలే దేశాన్ని ఏకీకృతం చేసే శక్తులు.

భాషా ఐక్యత
భారత వైవిధ్యానికి, శక్తికి మూలమైన వందలాది భాషలు, మాండలికాలను గుర్తించి, అన్ని భారతీయ భాషలనూ గౌరవిస్తూ ప్రోత్సహించడం.

వివక్ష రహిత అభివృద్ధి
ప్రాథమిక సౌకర్యాలు, ప్రగతి ఫలాలను ప్రతి పౌరునికీ చేరుస్తూ... పేదరికం, అసమానత, వివక్షలను రూపుమాపడం ద్వారా సామాజిక ఐక్యతకు ఆటంకాల తొలగింపు.

అనుబంధాలను ముడివేస్తున్న అనుసంధానం
రోడ్లు, రైలు, జాతీయ రహదారి, వాయు మార్గాలతో పాటు డిజిటల్ మౌలిక సదుపాయాల ద్వారా భౌగోళిక దూరాన్ని తగ్గించి, ప్రజల మధ్య సంబంధాలు, అనుబంధాలను ప్రోది చేయడం.

అభివృద్ధి, విశ్వాసాల ఐక్యతే 'ఏక్ భారత్'కు పునాది

సర్దార్ పటేల్ కలల సాకారం కోసం కేంద్ర ప్రభుత్వం 12 ఏళ్లుగా సమీకృత వ్యవస్థకు పునాది వేసింది. రాష్ట్ర సరిహద్దులకు అతీతంగా పౌరులంతా జాతీయతా భావనతో ఈ వ్యవస్థలో ఏకమవుతారు. ఇది దేశానికి, సర్దార్ పటేల్ అసాధారణ సేవలకు ప్రజలు ఆచరణాత్మకంగా అర్పించే నివాళి. దృఢ సంకల్పంతో ఏదైనా సాధ్యమేననే వాస్తవాన్ని ఆయన దృక్కోణం మనకు ఎరుకపరచింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాడు భారత్ త్వరలోనే విచ్ఛిన్నమైపోతుందని సందేహ జీవులు అంచనా వేశారు. కానీ, వందలాది రాజ సంస్థానాల విలీనంతో భారత్ ఏకీకృతం కావడం ద్వారా సందేహాలు పటాపంచలయ్యాయి. అసాధ్యమని అనేకులు భావించిన దాన్ని సర్దార్ పటేల్ సుసాధ్యం చేసి చూపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాటల్లో– "సర్దార్ పటేల్ ఆచరణాత్మక వాస్తవిక వాది.. సంకల్పంలో సత్యవంతుడు.. చేతలలో మానవతావాది.. లక్ష్య సాధనలో జాతీయవాది కావడం వల్లనే ఇది సాధ్యమైంది."

భాషల విషయంలో భారత్ వైఖరి కూడా నేడు ఐక్యతకు బలమైన బంధంగా మారింది. భారతీయ భాషలలో విద్యకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తూ కొత్త జాతీయ విద్యా విధానం రూపొందడం ఇందుకు నిదర్శనం. మరోవైపు మరాఠీ, బెంగాలీ, అస్సామీ, పాళీ, ప్రాకృత భాషలకు కేంద్ర ప్రభుత్వం 'ప్రాచీన భాష' హోదా కల్పించింది. ఆ విధంగా భాషతోపాటు దేశవ్యాప్తంగా ప్రస్తుతం కొనసాగుతున్న అనుసంధాన కార్యక్రమాలు కూడా భారత్ ఐక్యతను బలోపేతం చేస్తున్నాయి. రోడ్లు, రైల్వేలు, జాతీయ రహదారులు, ఇంటర్నెట్ వంటి ఆధునిక మౌలిక సదుపాయాలు గ్రామాలు–నగరాల మధ్య అంతరాన్ని తగ్గించాయి. రైలు మార్గాలతో కాశ్మీర్, ఈశాన్య రాష్ట్రాల రాజధాని నగరాల అనుసంధానం, సముద్రగర్భ కేబుళ్ల ద్వారా హై–స్పీడ్ ఇంటర్నెట్‌తో లక్షద్వీప్, అండమాన్–నికోబార్ దీవుల అనుసంధానం, మొబైల్ నెట్‌వర్క్‌తో పర్వత ప్రాంత ప్రజానీకం అనుసంధానం.. వగైరాల ఫలితంగా ప్రగతి పరుగులో వెనుకబడతామనే భయం ప్రజానీకంలో సమసిపోయింది. 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్' సూత్రం ఇప్పుడు సుపరిపాలన మంత్రంగా మారింది. 'ఏక్ భారత్ – శ్రేష్ఠ భారత్' సాకారాన్ని వేగిరపరిచేది ఈ పురోగమనం, విశ్వాసంతో కూడిన ఐక్యతే.

ముఖపత్ర కథనం

ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్

సంస్కృతి నుంచి జాతీయ సమైక్యత దాకా..

ప్రారంభం: 31 అక్టోబరు 2015


- **వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల మధ్య భాష, సాహిత్యం, సంస్కృతి, సంప్రదాయాల ఆదానప్రదానాన్ని ప్రోత్సహించడమే సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 140వ జయంతి సందర్భంగా 'జాతీయ సమైక్యతా దినోత్సవం' నాడు ప్రారంభించిన ఈ కార్యక్రమ ప్రధానోద్దేశం.**
- **సాంస్కృతిక పర్యటనలు, భాషా శిబిరాలు, విద్యార్థి-ఉపాధ్యాయ ఆదానప్రదానాలు, ఉత్సవాలు, క్విజ్- వ్యాస రచన పోటీల నిర్వహణ తదితరాల కోసం రెండేసి రాష్ట్రాలను ఒక జోడీగా రూపొందించారు. ఇది కేవలం భౌగోళిక స్వరూపాన్ని చూపే చిత్రపటాలకు పరిమితమైనది కాదు. దేశంలోని ఒక ప్రాంత ప్రజలు మరొక ప్రాంతం గురించి ప్రత్యక్ష అనుభవం ద్వారా తెలుసుకోవాలన్నదే దీని పరమావధి.**
- **కాలక్రమంలో ఈ కార్యక్రమం ఒక విస్తృత విధానంగా రూపాంతరం చెంది, వైవిధ్య పరిరక్షణ సహా సమైక్యతను బలోపేతం చేసే లక్ష్యంతో వ్యవస్థల ఏకీకరణకు బాటలు వేసింది.**
- **భాషా సమైక్యత పెంపు దిశగా భారతీయ భాషలలో విద్య, భాషాపరమైన ప్రోత్సాహం.**
- **సౌరాష్ట్ర-తమిళ సంగమం, కాశీ-తమిళ సంగమం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు.**
- **అంతర్జాతీయ యోగా దినోత్సవం ద్వారా సాంస్కృతిక అనుబంధం.**

కాశీ-తమిళ సంగమం

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2022లో శ్రీకారం చుట్టిన 'కాశీ-తమిళ సంగమం' (కేటీఎస్) ఓ సాంస్కృతిక వారధికి పునాది వేసింది. దీనిలో భాగంగా ఇప్పటిదాకా నిర్వహించిన నాలుగు విడతల కార్యక్రమాలతో ఈ బంధం మరింత బలపడింది. తమిళనాడు-కాశీ నగరాల విద్యా, సాంస్కృతిక అనుసంధాన వేదికగా మారింది.

- కేటీఎస్ 1.0 ఒక గొప్ప సాంస్కృతిక అనుభూతినివ్వగా, కేటీఎస్ 2.0లో ప్రజల భాగస్వామ్యం సహా నిర్దిష్ట అంశాలపై విస్తృత చర్చలు సాగాయి. కేటీఎస్ 3.0 జ్ఞాన సముపార్జనపై దృష్టి సారించగా, కేటీఎస్ 4.0 తమిళ భాష అభ్యసనానికి ప్రాధాన్యమిచ్చింది.

సౌరాష్ట్ర - తమిళ సంగమం: గుజరాత్-తమిళనాడు రాష్ట్రాల మధ్య ఉమ్మడి సంస్కృతి, వారసత్వాలకు గుర్తింపుగా 2023లో సౌరాష్ట్ర - తమిళ సంగమం కార్యక్రమాన్ని నిర్వహించారు. పది రోజులపాటు సాగిన ఈ ఉత్సవంలో సౌరాష్ట్రలోని 3,000 మందికి పైగా తమిళులు పాల్గొన్నారు.



యువ సంగమం: ప్రస్తుతం 7వ విడత కార్యక్రమం కొనసాగుతుండగా, యువతరం విద్యాపరమైన పర్యటనల అవకాశం కల్పిస్తోంది.

భాషా సంగమం: ఇది ఒక యాప్.. వివిధ భారతీయ భాషలపై అవగాహన కల్పించడంతో పాటు వాటిని నేర్చుకునే అవకాశం కల్పించడం దీని ప్రధానోద్దేశం.

నాలుగు మూలస్తంభాలతో భారత ఐక్యత పరిరక్షణ

'వికసిత్ భారత్' లక్ష్య సాకారానికి ఐక్యతే మూలస్తంభం... ఇందుకోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వయంగా నాలుగు కీలక స్తంభాలను నిర్దేశించారు.. వీటి ప్రాతిపదికన దేశం నిరంతర కృషిని కొనసాగిస్తోంది.

ఇందులో తొలి మూలస్తంభం 'సాంస్కృతిక ఐక్యత'...

ఒకే దేశం - ఒకే సమయం

విదేశీ ఉపగ్రహ ఆధారిత సమయ వనరుల పరాధీనత తగ్గింపు

కేంద్ర వినియోగదారు వ్యవహారాల శాఖ ఆగస్టు 27న 'లీగల్ మెట్రాలజీ భారత కాలమానం నిబంధనలు-2026' (ఇండియన్ స్టాండర్డ్ టైమ్ రూల్స్)ను జారీ చేసింది. ఈ ప్రకటనను గజిట్‌లో ప్రచురించిన నేపథ్యంలో 180 రోజుల తర్వాత అవి అమలులోకి వస్తాయి. చట్టం, పరిపాలన, వాణిజ్య, అధికారిక అవసరాల దిశగా దేశమంతటా భారత కాలమానం (ఐఎస్‌టీ) ఏకరూప సమయ సూచికగా పని చేస్తుంది.

- భారత సమయ సూచన మౌలిక సదుపాయాల కోసం విదేశీ ఉపగ్రహ ఆధారిత వనరులపై ఆధారపడటాన్ని తగ్గించడంలో 'ఒకే దేశం - ఒకే సమయం' కార్యక్రమం దోహదపడుతుంది.
- ఉమ్మడి సమయ సూచన ద్వారా బ్యాంకింగ్, డిజిటల్ చెల్లింపులకు కచ్చితమైన 'టైమ్-స్టాంపింగ్' సాధ్యమవుతుంది.
- రైల్వేలు, విమానాశ్రయాలు, టెలికమ్యూనికేషన్లు, ఇంటర్నెట్, విద్యుత్ వ్యవస్థల మధ్య మెరుగైన సమన్వయం ఏర్పడుతుంది.
- ప్రభుత్వ, చట్టపరమైన రికార్డులు సహా అత్యవసర, ఇతర సమయానుగుణ సేవల సంబంధిత సమన్వయం కూడా మెరుగుపడుతుంది.



"కాశీ తమిళ సంగమం, సౌరాష్ట్ర తమిళ సంగమం కార్యక్రమాలు భారత భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతున్నాయి. అంతేకాకుండా సంప్రదాయాలు, భాషలు, సమాజాలను అనుసంధానించడం ద్వారా సాంస్కృతిక ఆదానప్రదానానికి ఇవి శక్తిమంతమైన వేదికలుగా మారాయి.

- నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

భారత్‌ను చైతన్యపూరిత, శక్తియుత దేశంగా తీర్చిదిద్దడంలో ద్వాదశ (12) జ్యోతిర్లింగాలు, సప్త (7) పవిత్ర నగరాలు, చార్‌ధామ్ (4 పుణ్యక్షేత్రాలు), 50కి పైగా శక్తిపీఠాలు సహా తీర్థయాత్రల సంప్రదాయం కీలక పాత్ర పోషిస్తున్నాయి. 'సౌరాష్ట్ర తమిళ సంగమం', 'కాశీ తమిళ సంగమం' వంటి కార్యక్రమాల ద్వారా ఈ సంప్రదాయం నేడు పరిఢవిల్లుతోంది. సుసంపన్న భారతీయ యోగా విజ్ఞానం ఇవాళ అంతర్జాతీయ యోగా దినోత్సవం ద్వారా సరికొత్త గుర్తింపును సాధించి, ప్రపంచ ప్రజానీకాన్ని అనుసంధానించే మాధ్యమంగా మారింది.

రెండో మూలస్తంభం భాషా ఐక్యత... భారత సృజనాత్మక, స్వేచ్ఛాయుత దృక్పథానికి దేశంలోని వందలాది భాషలు, మాండలికాలు ఒక ప్రతీక. ఈ దేశంలో ఏదో ఒక సమాజం, అధికారం లేదా వర్గం భాషను ఎన్నడూ ఆయుధంగా ప్రయోగించింది లేదు. అలాగే, ఒకే భాషను జనావళిపై రుద్దడానికి ప్రయత్నించిందీ లేదు. భారత్‌లో భాషా వైవిధ్యం సుసంపన్నమై దేశం అంతర్జాతీయ ప్రతిష్టను సొంతం చేసుకోవడానికి కారణమిదే. విభిన్న సంగీత స్వరాల తరహాలో భారతీయ భాషలు దేశం గుర్తింపును బలోపేతం చేశాయి. కాబట్టే, ప్రస్తుత ప్రభుత్వం ప్రతి భాషనూ జాతీయ భాషగానే పరిగణిస్తుంది. ప్రపంచంలోనే అత్యంత ప్రాచీనమైన తమిళం సహా సంస్కృతం వంటి జ్ఞాన భాండాగారం భారత్ సొంతం. దేశంలోని ప్రతి బిడ్డ మాతృభాషలో విద్యాభ్యాసం చేయగలిగేలా ప్రతి భాషనూ ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. అదే సమయంలో ఇతర భాషల పరిచయం, అభ్యసనం దిశగానూ కృషి చేస్తోంది. తద్వారా దేశ ఐక్యతకు భాషలు ఒక శక్తిగా ఉపయోగపడతాయి.

మూడో మూలస్తంభం వివక్ష రహిత అభివృద్ధి... సామాజిక

మారుతున్న రాజకీయ పరిస్థితులకు అతీతంగా.. సహస్రాబ్దాల నుంచీ దేశాన్ని ఒక జాతిగా నిలిపింది ఈ సంస్కృతే.

‘ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్’ మూలస్తంభాలివే



ఆహారోత్సవాలు : పాక సంప్రదాయాలు: జోడుకట్టిన రాష్ట్రాల మధ్య పాక సంస్కృతుల ఆదానప్రదాన సౌలభ్యం దిశగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తారు. వీటిలో పాలుపంచుకునే వారు భాగస్వామ్య రాష్ట్రాల రుచులను ఆస్వాదించడమేగాక, అక్కడి ప్రత్యేక వంటకాల గురించి తెలుసుకోగలుగుతారు.

సాంస్కృతిక ఆదానప్రదానం: ఈ అంశంలో భాగంగా భారతీయ సంస్కృతి, పండుగల ఆనందానుభూతిని పొందే లక్ష్యంతో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆయా రాష్ట్రాలలో వీటిని ఎలా నిర్వహించుకుంటారు.. వాటి ప్రాధాన్యం ఏమిటి? తదితరాలను ప్రజలు అర్థం చేసుకోవచ్చు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సంప్రదాయ స్థానిక వంటకాలు, పాకశాస్త్ర పద్ధతులను కూడా ప్రదర్శిస్తారు.

యువజనోత్సవాలు వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని ఎంపిక చేసిన సంస్థలు, సొంత-భాగస్వామ్య రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాలు, కళాశాలలను ఆహ్వానించి ఈ యువజనోత్సవాలను నిర్వహిస్తాయి.

‘ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్’ క్లబ్బులు: దేశంలోని విద్యాసంస్థలన్నిటిలో ఈ కార్యక్రమ నిర్వహణ కోసం ప్రత్యేక క్లబ్బులు ఏర్పాటయ్యాయి. ప్రచార సందేశ వ్యాప్తితోపాటు ప్రతి నెలలో ‘ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్’ దినోత్సవాన్ని ఇవి నిర్వహిస్తాయి.

విద్యారంగ ఆదానప్రదానం: విద్యా సంబంధిత అంశాలపై దేశంలోని విద్యా సంస్థలు పాలుపంచుకుంటాయి. కార్యకలాపాలలో భాగంగా సెమినార్లు-వెబినార్ల నిర్వహణ, భాగస్వామ్య రాష్ట్రాల్లోని సంస్థల సందర్శన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు.

క్రీడా కార్యక్రమాలు: ఈ కార్యక్రమంలో భాగంగా క్రీడలపై దృష్టి సారిస్తూ యువతలో జట్టు స్ఫూర్తిని పెంచే దిశగా క్రీడా కార్యకలాపాలను నిర్వహిస్తారు... ముఖ్యంగా సంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యమిస్తారు.

వ్యవస్థకు పేదరికం, వివక్ష అతిపెద్ద బలహీనతలు. ఆక్రమణదారులు వీటిని తమ శక్తిగా మార్చుకున్నారు కాబట్టే, దేశంలో పేదరిక నిర్మూలనకు దీర్ఘకాలిక ప్రణాళికతో కృషి చేయాలని సర్దార్ పటేల్ సంకల్పించారు.

ఓ సందర్భంలో- “భారత్‌కు 1947కన్నా ఓ పదేళ్ల ముందే స్వాతంత్ర్యం లభించి ఉంటే, దేశం ఆహార కొరత నుంచి ఎన్నడో

పర్యాటక ఆదానప్రదానం: భాగస్వామ్య రాష్ట్రాల్లోని ప్రధాన పర్యాటక ప్రదేశాలు, ఆకర్షణీయ ప్రాంతాలపై విజ్ఞానం, అవగాహన పొందడమే దీని లక్ష్యం. స్మారక చిహ్నాలు, పర్యాటక ప్రదేశాల సమాచార విస్తరణ, పర్యటన నిర్వాహకుల కోసం రోడ్ షోల నిర్వహణ, 'హోమ్ స్టే'ల ఏర్పాటుకు ప్రోత్సాహం వంటివి ఈ కార్యకలాపాల్లో భాగంగా ఉంటాయి.

పుస్తకాల అనువాదం: భాగస్వామ్య రాష్ట్రాల సాహిత్యం, ఇతరత్రా సమాచారంపై అవగాహన సౌలభ్యం దిశగా ఆయా రాష్ట్రాల పుస్తకాలు, పర్యాటక కరదీపికల అనువాదం.

భాగస్వామ్య రాష్ట్రం భాషను నేర్చుకోవడం: భాగస్వామ్య రాష్ట్రాల భాషలతో ప్రజలకు పరస్పర పరిచయం ద్వారా స్థానిక జనాభాతో ప్రాథమిక సంభాషణకు వీలు కల్పించడం 'ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్' లక్ష్యం. ఆ మేరకు ఇతర భారతీయ భాషలను నేర్చుకునేలా అందర్నీ ప్రోత్సహిస్తారు.

- సారూప్య అర్థాలు గల సామెతలను నేర్పుతారు... పాటలను అనువదిస్తారు... నిత్యం ఒక వాక్యాన్ని 22 భాషల్లోకి అనువదించడం ద్వారా భాషలపై అవగాహన పెంచుతారు.

పర్యటనలు - శిబిరాలు: భాగస్వామ్య రాష్ట్రాల్లో పర్యటనలు, శిబిరాలను నిర్వహిస్తారు.

పండుగలు - వేడుకలు: ఆయా రాష్ట్రాల పండుగలతోపాటు ఇతరత్రా వేడుకలను నిర్వహిస్తూ, వాటిలో పాల్గొనాల్సిందిగా భాగస్వామ్య రాష్ట్రాలను ఆహ్వానిస్తారు.



ప్రతి రాష్ట్రానికీ విస్తరించిన జాతీయ చలనచిత్ర పురస్కారాలు

ఐక్యత దిశగా వినూత్న కార్యక్రమం

- **వేదికల చారిత్రక మార్పు:** దేశ రాజధాని ఢిల్లీకి మాత్రమే పరిమితమైన జాతీయ చలనచిత్ర పురస్కారాల వేడుకను దేశవ్యాప్త ప్రధాన పర్యాటక ప్రదేశాల్లో నిర్వహించే వినూత్న కార్యక్రమానికి ప్రభుత్వం ఇప్పుడు శ్రీకారం చుట్టింది.
- **గుజరాత్‌లోని కేవడియాతో శ్రీకారం:** ఈ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ ఏడాది సెప్టెంబరు 22న గుజరాత్‌లోని కేవడియాలో 'స్టాచ్యూ ఆఫ్ యూనిటీ' వద్ద ప్రారంభించారు.
- **'ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్' సందేశం:** ఆధునిక భారత నిర్మాత సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహం సమీపంలోని వేదికపై చలనచిత్ర రంగ ప్రతిభను, వైవిధ్యాన్ని గౌరవించడం 'ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్' స్ఫూర్తికి నిదర్శనం.
- **కార్యక్రమ నిర్వహణపై రాష్ట్రాలకు ఆహ్వానం:** ఆయా రాష్ట్రాల్లోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలలో ఈ కార్యక్రమ నిర్వహణ కోసం ప్రతిపాదనలు పంపాలని కేంద్ర సమాచార-ప్రసార శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ అన్ని రాష్ట్రాలకూ విజ్ఞప్తి చేశారు. తదనుగుణంగా ఎంపిక చేసిన రాష్ట్రంలో తదుపరి పురస్కార ప్రదానోత్సవం నిర్వహిస్తారు.
- **పర్యాటకం .. జాతీయ ఐక్యతకు ప్రోత్సాహం:** కళ, సంస్కృతి, పర్యాటకంతో కూడిన ఈ సంగమం ప్రాంతీయాభివృద్ధిని, పర్యాటకాన్ని ప్రోత్సహిస్తూ, దేశాన్ని ఐక్యంగా నిలుపుతుంది.

విముక్తమయ్యేది" అన్నారు. ఈ నేపథ్యంలో సర్దార్ పటేల్ కలలుగన్న 16 సంకల్పాలను సాకారం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. తదనుగుణంగా పుష్కర (12 ఏళ్ల) కాలంలో 25 కోట్ల మంది పేదరిక విముక్తులయ్యారు... లక్షలాది పేదలకు పక్కా ఇల్లు సమకూరుతోంది. ఇంటింటికీ సురక్షిత తాగునీరు సహా ఆసుపత్రులలో ఉచిత వైద్యం లభిస్తోంది.మొత్తం మీద - ప్రతి

ముఖపత్ర కథనం

ఒకే దేశం – ఒకే పన్ను

ఆర్థిక సమైక్యతలో నవ శకం

ఒకే దేశం - ఒకే పన్ను: జీఎస్‌టీ

ప్రారంభం: 2017 జూలై 1



- వస్తుసేవల పన్ను (జీఎస్‌టీ)తో దేశవ్యాప్తంగా 30 రకాల పన్నులు, సుంకాలన్నీ ఒకే పన్నుల వ్యవస్థ ద్వారా ఏకీకృత విధానం పరిధిలోకి వచ్చాయి.
- రాష్ట్రాల సరిహద్దులలో వేర్వేరు రకాల పన్నుల వల్ల తలెత్తే సంక్లిష్టతలను తగ్గించి, దేశాన్ని ఏకీకృత విపణి వైపు నడిపించడమే దీని లక్ష్యం. రాష్ట్రాలలో వాణిజ్య, ఇతరత్రా పన్నుల స్వరూపంపై అవగాహనలో ఇది ఎంతో సౌలభ్యం కల్పించింది.
- కేంద్ర, రాష్ట్రాలను ఒకే వేదికపైకి తెస్తూ ఏర్పాటు చేసిన వస్తుసేవల పన్ను మండలి (జీఎస్‌టీ కౌన్సిల్) ఈ వ్యవస్థలో కీలక భాగంగా మారింది.
- 'జీఎస్‌టీ 2.0' లో భాగంగా భావితరం సంస్కరణల్లో భాగంగా ప్రధాన పన్ను శాతాలను 5, 18గా సవరించారు.
- పెరిగిన పన్ను చెల్లింపుదారుల సంఖ్య


2026 **1.65 కోట్లు**

2017 **66.5 లక్షలు**

ఐక్యతా సూత్రం:
'ఏక్ భారత్ – శ్రేష్ఠ భారత్' దార్శనికతను తొమ్మిదేళ్లుగా జీఎస్‌టీ బలోపేతం చేసింది. తద్వారా 17 రకాల పన్నులు, 13 రకాల సుంకాలను ఏకైక ఉమ్మడి చట్రంలో ఏకీకృతం చేసింది.


ఒకే దేశం - ఒకే ఫాస్టాగ్

ప్రారంభం: ఎలక్ట్రానిక్ విధానంలో టోల్ రుసుము వసూలు ఏకీకరణ దిశగా 2019లో ఇది ప్రారంభమైంది. తదనుగుణంగా జీతీయ రహదారులలోని టోల్ ప్లాజాల వద్ద 'ఫాస్టాగ్' వరుసలు ఏర్పాటయ్యాయి.



- దేశవ్యాప్తంగా రహదారులపై ప్రయాణ వేగం పెరగడమే కాకుండా నిరాటంకంగా సాగుతోంది. టోల్ ప్లాజాల వద్ద వాహనాలు బారులుతీరే అవసరం లేకపోవడం సహా ఇంధనం ఆదా అవుతోంది.
- ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్ల కోసం ₹3,075తో వార్షిక పాస్ సదుపాయం 2025 ఆగస్టు 15 నుంచి ప్రారంభమైంది. దీని ద్వారా ఏడాది పాటు లేదా 200 దఫాలకు మించకుండా టోల్ ప్లాజాల గుండా ప్రయాణించవచ్చు.
- తాజాగా ఫాస్టాగ్ పోర్టబిలిటీ సౌకర్యంతో 'వన్ ట్యాగ్'ను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీనివల్ల వినియోగదారులు తమ ప్రస్తుత ఫాస్టాగ్‌ను కొనసాగిస్తూనే, జారీ సంస్థను మార్చుకునే వీలుంటుంది. దీంతో వినియోగదారులకు మరింత సౌకర్యం, ఎంపిక స్వేచ్ఛ లభిస్తాయి.

98%
నికి పైగా వినియోగం, దాదాపు 13 కోట్ల మంది వినియోగదారులతో దేశంలో ఎలక్ట్రానిక్ టోల్ వసూలు వ్యవస్థను ఫాస్టాగ్ ఆమూలాగ్రం మార్చేసింది.



ఐక్యతా సూత్రం:
మీరు ఒకే ఫాస్టాగ్ ద్వారా దేశంలో ఎక్కడైనా టోల్ రుసుము చెల్లించవచ్చు. అలాగే, అనేక ప్రదేశాలలో పార్కింగ్ రుసుము కోసం కూడా వాడుకోవచ్చు. దీంతో వేర్వేరు రాష్ట్రాల్లో వేర్వేరు టోల్ రుసుము చెల్లించే అవస్థ తప్పడమేగాక ఛార్జీలలో ఏకరూపత వచ్చింది.

పౌరుడికీ గౌరవప్రద జీవన సౌలభ్య కల్పనే దేశం దృక్కోణం.. లక్ష్యం. తదనుగుణంగా వివక్ష, అవినీతికి తావులేని విధానాలు దేశ సమగ్రతను బలోపేతం చేస్తున్నాయి. జాతీయ చలనచిత్ర పురస్కార ప్రదానోత్సవం ఇప్పుడు అన్ని రాష్ట్రాలకూ విస్తరించింది. ఐక్యత దిశగా ఇది ఓ కొత్త కార్యక్రమం. పరస్పర అనుసంధానం ద్వారా హృదయాలను మమేకం చేయడం జాతీయ సమగ్రతకు నాలుగో

> **ఐక్యత లోపం కొత్త సంక్షోభాలకు కారణమవుతుంది.. కానీ, ప్రజల సమష్టి కృషి దేశాన్ని సమున్నత శిఖరాలకు చేరుస్తుంది. స్వతంత్ర భారత పునరుజ్జీవన సమయంలో ఎంతగానో దోహదపడిన సమష్టి కృషి (సబ్‌కా ప్రయాస్) భావన, నేటి స్వాతంత్ర్య 'అమృత కాలం'లో మరింత కీలకం.**
>
> *- నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*



మూలస్తంభం. దేశవ్యాప్తంగా ఇవాళ జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్ వేల నిర్మాణంలో కొత్త రికార్డులు నెలకొంటున్నాయి.

వందే భారత్, నమో భారత్ రైళ్లు నేడు భారతీయ రైల్వేలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నాయి. చిన్న పట్టణాలు కూడా విమానాశ్రయాలతో సంధానమవుతున్నాయి. భారత్ పై ప్రపంచ దృక్పథాన్ని ఈ ఆధునిక మౌలిక సదుపాయాలు పూర్తిగా మార్చేస్తున్నాయి. అంతేగాక దేశవ్యాప్తంగా తూర్పు-పడమర, ఉత్తర-దక్షిణాల మధ్య దూరాభారం బాగా తగ్గింది. ప్రజల మధ్య సంబంధాలు, సాంస్కృతిక ఆదానప్రదాన నవ శకం ఈ విధంగా జాతీయ ఐక్యతను బలోపేతం చేస్తోంది. ఇక గడచిన 12 ఏళ్లలో భారత్ డిజిటల్ విప్లవం ఈ ఐక్యతను మరింత బలోపేతం చేసింది.

దేశం ముక్తకంఠంతో వాణిజ్య భాషను అందుకున్న వేళ

అత్యంత కీలక, విస్తృత చర్చకు గురైన 'వస్తుసేవల పన్ను' ఈ పరిణామాత్మక మార్పులకు ఉదాహరణగా నిలుస్తుంది. దేశంలో పన్ను విధానం దశాబ్దాల పాటు రాష్ట్రానికో తీరుగా కొనసాగింది. ఆయా రాష్ట్రాలు తమ సొంత నిబంధనల ప్రకారం పన్ను వసూళ్లు చేసినందువల్ల ఆ రాష్ట్రాల సరిహద్దులు దాటాలంటే చెక్ పోస్టుల వద్ద ట్రక్కులు గంటల తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి. దీనికితోడు వేర్వేరు పన్ను శాతాల వల్ల అధికారిక జాప్యం సర్వ సాధారణం. ఏదైనా వస్తువు ఒక రాష్ట్ర సరిహద్దు దాటితే దాని ధర మారిపోయేది. ప్రతి రాష్ట్రానికీ వేర్వేరు ఖాతాల నిర్వహణ భారం వ్యాపారులపై ఉండేది. ఈ సంక్లిష్ట విధానం వల్ల చిన్న దుకాణదారు నుంచి పెద్ద పారిశ్రామికవేత్త దాకా అనేక ఇబ్బందులు పడేవారు.

అయితే, 101వ రాజ్యాంగ సవరణ తర్వాత... అంటే- 2017 జూలై 1న ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. "ఒకే దేశం - ఒకే పన్ను" దృక్కోణంతో అమలులోకి వచ్చిన జీఎస్‌టి వల్ల ఎక్సైజ్ సుంకం, సేవల పన్ను, వ్యాట్, ఆక్ట్రాయ్ వంటి అనేక పరోక్ష పన్నులు ఈ ఏకైక వ్యవస్థలో ఏకీకృతమయ్యాయి. ఇప్పుడు "ఒకే జీఎస్‌టి నంబర్, ఏకీకృత ఆన్‌లైన్ రిటర్న్ దాఖలు ప్రక్రియ, ప్రామాణిక పన్ను విధింపు" ద్వారా వ్యాపార సంస్థలు దేశంలోని ఏ మూలకైనా సరకులను ఎలాంటి ఆటంకం లేకుండా రవాణా చేయగలవు. ఈ విధంగా వాణిజ్య సౌలభ్యం కల్పించిన వస్తుసేవల పన్ను వ్యవస్థ- దేశాన్ని వాస్తవిక ఏకీకృత మార్కెట్‌గానూ రూపొందించింది. ఇక పన్నులపై నిర్ణయాలలో కేంద్ర, రాష్ట్రాలను ఒకే వేదికపైకి తెచ్చే వస్తుసేవల పన్ను మండలి (జీఎస్‌టి కౌన్సిల్) ఈ మార్పును "సహకారాత్మక సమాఖ్యవాదా"నికి అద్భుత ఉదాహరణగా రూపుదిద్దింది. ఈ వేదికపై అన్ని రాష్ట్రాల గళం ఒకేసారి వినిపిస్తుంది. పన్ను శాతాల నుంచి మినహాయింపుల దాకా ప్రతి నిర్ణయం ఏకాభిప్రాయంతో వెలువడుతుంది.

ఏకరూప విధానంతో పెన్షన్ వ్యత్యాసాల పరిష్కారం:

మాజీ సైనికులు ఒకే ర్యాంకు - ఒకే పెన్షన్ (ఓఆర్ఓపీ) డిమాండ్ చేస్తూ దశాబ్దాలుగా పోరాడారు. ఒకే హోదా (ర్యాంక్), ఒకే కాలపరిమితి గల సేవకు సమాన పెన్షన్ లభించాలన్నది వారి ఆకాంక్ష. ఎందుకంటే - లోగడ ఒకే హోదాలో దేశ సరిహద్దుల రక్షణలో సమాన సేవలందిస్తూ,

ముఖపత్ర కథనం

సామాజిక సంక్షేమం

ఓ సమగ్ర భద్రత వలయం

ఒకే దేశం - ఒకే రేషన్ కార్డు

ప్రారంభం: 2019

ఉచిత రేషన్ సరఫరా **81** కోట్ల మందికి పైగా లబ్ధిదారులు.

- వలస కార్మికులు, స్వస్థలం వీడి మరోచోట పని చేసుకునే లబ్ధిదారులు తమ రేషన్ కార్డుపై ఏ ప్రదేశంలోనైనా, ఏ దుకాణంలోనైనా సరకులు పొందే వ్యవస్థ రూపొందింది.
- దీంతో లబ్ధిదారులు ఎక్కడికెళ్తే అక్కడ కొత్త రేషన్ కార్డు కోసం బాధలు పడాల్సిన అవస్థ తప్పింది. దీంతోపాటు దేశంలో ఎక్కడైనా తమ వంతు సరకులు తీసుకునే వీలు కలిగింది.
- ఆధార్ అనుసంధాన గుర్తింపు, చౌకధరల దుకాణాల్లో ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్ (ఇపీఓఎస్) యంత్రాల వినియోగంతో ఈ మార్పిడి సుసాధ్యమైంది.



ఐక్యతా సూత్రం
పౌరుడు ఎక్కడ ఉపాధి పొందుతున్నా, వారి ఆహార హక్కును అక్కడే పొందగలగాలి.

ఒకే ర్యాంకు - ఒకే పెన్షన్ (ఓఆర్ఓపీ)

ప్రారంభం: 2015



- ఒకే ర్యాంకు, ఒకే సేవానుభవం గల మాజీ సైనికులందరికీ సమాన పెన్షన్ చెల్లించే విధానమిది.
- ఒకే ర్యాంకుతో వేర్వేరు సమయాల్లో ఉద్యోగ విరమణ చేసిన సైనికుల మధ్య పెన్షన్ వ్యత్యాసాల తొలగింపు దీని లక్ష్యం.
- దీని ద్వారా 25 లక్షల మందికి పైగా మాజీ సైనికులు, వారి కుటుంబాలకు లబ్ధి కలిగింది.

ఐక్యతా సూత్రం: పెన్షన్ విధానంలో సమానత్వం.. అంకిత భావంతో దేశ రక్షణ చేసిన సైనికులపై గౌరవం.

చారిత్రక మలుపు
'ఒకే దేశం - ఒకే ఆరోగ్య బీమా' (ఆయుష్మాన్ భారత్)

సమాజంలో వెనుకబడిన, అట్టడుగు, ఆర్థికంగా బలహీన వర్గాల్లోని 40 శాతం కుటుంబాలకు స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో చికిత్స కోసం ఏటా ₹5 లక్షల విలువైన ఉచిత ఆరోగ్య బీమా రక్షణ.

- ఈ పథకం 2018 సెప్టెంబరులో ప్రారంభం కాగా, 2026 ఆగస్టు 12వ తేదీ వరకూ...

48.57
కోట్లకు పైగా ఆయుష్మాన్ కార్డులు జారీ అయ్యాయి.



ముప్పును ఎదుర్కొన్న సైనికులలో ముందుగా రిటైరైన వారికి, కొన్నేళ్ల తర్వాత అదే హోదాతో ఉద్యోగ విరమణ చేసినవారితో పోలిస్తే పెన్షన్ తక్కువగా ఉండేది. మాజీ సైనికులలో దశాబ్దాలుగా తీవ్ర అసంతృప్తికి కారణమైన ఈ వ్యత్యాసంపై అనేక ఉద్యమాలు చేపట్టారు. ఇందులో భాగంగా మాజీ సైనికులు తమ పతకాలను వాపసు చేయడం దాకా కూడా నిరసన తెలిపారు. అయితే, 2014లో కొత్త ప్రభుత్వం పాలన బాధ్యతలు చేపట్టాక ఈ దీర్ఘకాలిక డిమాండ్‌ను పరిష్కరిస్తూ, 2015 నుంచి 'ఒకే ర్యాంకు – ఒకే పెన్షన్' పథకాన్ని అమలులోకి తెచ్చింది. ఒకే

13 కోట్ల మందికి పైగా లబ్ధిదారులు ఆసుపత్రులలో చికిత్స పొందగా వారికి ₹2 లక్షల కోట్లకు పైగా ఆదా అయింది.

- వివిధ రాష్ట్రాల్లోని ఆసుపత్రులలో 29.05 లక్షల మందికి పైగా రోగులకు చికిత్స కోసం ఆమోదం లభించగా, మొత్తం ₹8,800 కోట్లకు పైగా ప్రభుత్వం చెల్లించింది.
- 'ఆయుష్మాన్ భారత్ వయో వందన యోజన' కింద 1.20 కోట్ల మంది వృద్ధులు నమోదు చేసుకున్నారు.



ఒకే దేశం - ఒకే ఆరోగ్య కార్డు

జాతీయ ఆరోగ్య ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏ) నేతృత్వంలోని 'ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్' (ఏబీడీఎం) లో భాగంగా 'ఒకే పౌరుడు – ఒకే డిజిటల్ ఆరోగ్య రికార్డు' లక్ష్యం దిశగా గణనీయ ప్రగతి నమోదైంది. దేశంలోని ప్రతి పౌరుడికీ సురక్షిత, కాగిత రహిత, సమగ్ర డిజిటల్ ఆరోగ్య రికార్డు రూపకల్పన ఈ కార్యక్రమ లక్ష్యం..

కీలక విజయాలు.. గణాంకాలు

ఏబీహెచ్‌ఏ గుర్తింపు: ప్రతి పౌరుడికీ 14 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్యతో 96 కోట్లకు పైగా 'ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య ఖాతాలు' (ఏబీహెచ్‌ఏ) నమోదయ్యాయి.

డిజిటల్ ఆరోగ్య రికార్డు అనుసంధానం: ఏబీహెచ్‌ఏ ఖాతాలతో 110 కోట్లకు పైగా ఆరోగ్య రికార్డులు (ల్యాబ్ నివేదికలు, మందుల చీటీలు, టీకా వివరాలు, ఆసుపత్రి డిశ్చార్జ్ నివేదికలు వగైరా) సంధానితమయ్యాయి.

సమ్మతి ఆధారిత సమాచార ప్రదానం: దేశంలో ఎక్కడి వైద్యులతోనైనా వ్యక్తులు స్వీయ అనుమతితో తమ మునుపటి ఆరోగ్య రికార్డులను పంచుకునే వీలుంటుంది. దీనివల్ల అనవసర పరీక్షల బెడద, కాగితపు ఫైళ్ల నిర్వహణలో ఇబ్బందులు తొలగిపోతాయి.

ఐక్యతా సూత్రం:
దేశంలో ఎక్కడ చికిత్స పొందినా, మీ ఆరోగ్య రికార్డులు డిజిటల్ రూపంలో అక్కడ అందుబాటులో ఉంటాయి. కేవలం ఒక్క క్లిక్‌తో వాటిని ఏ క్షణంలోనైనా పరిశీలించుకోవచ్చు.

ఐక్యతా సూత్రం:
వికసిత భారత్‌కు పునాది ఆరోగ్య భారత్ కాబట్టి, ఈ దిశగా దేశంలోని పౌరులందరికీ ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాలు సమానంగా అందాలి.



(2026 సెప్టెంబరు 22 నాటికి)

ర్యాంకు, సేవానుభవం గల మాజీ సైనికులందరూ రిటైరయ్యే సంవత్సరంతో నిమిత్తం లేకుండా సమాన పెన్షన్ పొందేలా చూడటం దీని లక్ష్యం. ఉదాహరణకు సుబేదార్ హోదాతో 1985లో లేదా 2010లో రిటైరైనప్పటికీ ఒకే 'స్కేల్' ఆధారంగా పెన్షన్ లభిస్తుంది.

చాలాకాలం కొనసాగిన ఈ వ్యత్యాసంపై సైనిక కుటుంబాల మధ్య సుదీర్ఘకాలం చర్చల్లో నలిగిన సమస్య ఎట్టకేలకు ఇలా పరిష్కారమైంది. ఈ కొత్త సమగ్ర విధానం ద్వారా ఇకపై సైనికుల సేవలకు వేర్వేరు కొలబద్దలు ఉండవని దేశం విస్పష్ట సందేశాన్నిచ్చింది.

విద్య-పరీక్ష-నియామకం

యువతరం శక్తిసామర్థ్యాలు ఏకీకృతం





ఒకే దేశం - ఒకే పరీక్ష (ఎన్‌టీఏ)

ప్రారంభం: 2017; మార్పులకు ప్రణాళిక 2026

- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ఏర్పాటుతో సాంకేతికత ఆధారిత ఏకీకృత వ్యవస్థ ద్వారా జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల నిర్వహణకు మార్గం సుగమమైంది.
- వైద్య విద్యలో ప్రవేశానికి జాతీయ స్థాయిలో 'నీట్' (ఎన్‌ఈఈటీ) ఏకైక పరీక్షగా స్థిరీకరణ.
- ఎన్‌టీఏ నిర్వహించే పరీక్షలు సహా పబ్లిక్ పరీక్షల సురక్షిత, సమర్థ నిర్వహణకు తగిన చర్యలపై కేంద్ర ప్రభుత్వం నందన్ నీలేకని అధ్యక్షతన ఉన్నతస్థాయి కార్యాచరణ బృందాన్ని ఏర్పాటు చేసింది. అనంతరం ఈ బృందం సంబంధిత భాగస్వామ్య సంస్థల నుంచి సూచనలు, సలహాలను ఆహ్వానించింది.

మార్గదర్శక సూత్రం:
రాష్ట్రం లేదా విద్యా బోర్డు పరిమితులతో నిమిత్తం లేకుండా జాతీయ పరీక్ష వేదిక ద్వారా విద్యార్థుల అవకాశాలు నిర్దేశితం కావాలి.

ఒకే దేశం – ఒకే నియామక ప్రక్రియ


కేంద్ర మంత్రిమండలి ఆమోదంతో 2020 ఆగస్టులో జాతీయ నియామక సంస్థ (ఎన్‌ఆర్‌ఏ) ఏర్పాటు... "ఒకే దేశం-ఒకే నియామక ప్రక్రియ" లక్ష్యం దిశగా ఇది కీలక మలుపు.

- నేషనల్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ ఏర్పాటు: కేంద్ర మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థలలో నాన్-గెజిటెడ్ (గ్రూప్ బి, సి) పోస్టులకు ప్రాథమిక పరీక్ష నిర్వహణ కోసం స్వయంప్రతిపత్తి గల సంస్థగా 'ఎన్‌ఆర్‌ఏ' ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.
- ప్రధాన నియామక సంస్థల సంధానం: ప్రారంభ దశలో మూడు ప్రధాన నియామక సంస్థల ప్రాథమిక పరీక్షల స్థానంలో 'సార్వత్రిక అర్హత పరీక్ష' (సీఈటీ)ను ప్రవేశపెట్టారు. ఈ మేరకు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్‌ఎస్‌సీ), రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డులు (ఆర్‌ఆర్‌బీ), ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (ఐబీపీఎస్) స్థానంలో కొత్త విధానం అమలులోకి వచ్చింది.

ఒకే దేశం - ఒకే చందా (ఓఎన్‌ఓఎస్)

ఇటీవలే ప్రారంభమైన పథకం

- దేశంలోని ప్రభుత్వ విద్యా-పరిశోధన సంస్థలలోని విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులకు జాతీయ స్థాయి చందా విధానం ద్వారా ప్రముఖ అంతర్జాతీయ పరిశోధన పత్రికల సౌలభ్యం కల్పించే లక్ష్యంతో రూపొందించిన వ్యవస్థ ఇది.
- ఈ పథకం కోసం మూడేళ్ల కాలానికిగాను ప్రభుత్వం బడ్జెట్లో ₹6,000 కోట్లు కేటాయించింది.



మార్గదర్శక సూత్రం:
సంబంధిత సంస్థల ఆర్థిక సామర్థ్యం లేదా భౌగోళిక స్థానాన్ని బట్టి జ్ఞాన సముపార్జన అవకాశం పరిమితం కాకూడదు.

ఒకే దేశం - ఒకే చట్టం - ఒకే రాజ్యాంగం

ఈ ఏకీకరణ ప్రస్థానంలో చారిత్రక ఘట్టం 2019 ఆగస్టు 5న ఆవిష్కృతమైంది. దశాబ్దాల తరబడి జమ్మూ కాశ్మీర్‌కు ఆర్టికల్ 370 కింద రాజ్యాంగపరంగా ఒక ప్రత్యేక హోదా ఉండేది.

దీనివల్ల రాజ్యాంగంలోని అనేక నిబంధనలు అక్కడ పూర్తిగా వర్తించేవి కావు. అలాగే, దేశంలోని ఇతర ప్రాంతాల ప్రజలకు లభించే కొన్ని హక్కులు అక్కడి వారికి ఉండేవి కావు. అంతేగాక దేశంలోని

రాజ్యాంగపరంగా మార్పుచేర్పులు

పాలన వ్యవస్థల ఏకీకరణ

ఒకే దేశం - ఒకే రాజ్యాంగం

ఆర్టికల్ 370 నుంచి విముక్తి

2019 ఆగస్టు 5: నిర్ణయాత్మక మార్పు



- జమ్మూ కాశ్మీర్ సంబంధిత రాజ్యాంగంలో మార్పుచేర్పుల తర్వాత 'ఒకే దేశం - ఒకే రాజ్యాంగం' భావన కొత్త కోణం సంతరించుకుంది.
- జమ్మూ కాశ్మీర్, లద్దాఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతాలుగా పునర్వ్యవస్థీకరించడం ద్వారా కేంద్ర చట్టాలు, పాలన విధానాల అమలు వ్యవస్థలో మార్పులు వచ్చాయి.

ఐక్యతా సూత్రం:
'ఒకే దేశం - ఒకే చట్టం - ఒకే రాజ్యాంగం' కల సాకారమైంది. పౌర హక్కులు, రాజ్యాంగంలో మార్పుచేర్పులు ఉమ్మడి జాతీయ విధానంతో అనుసంధానితమయ్యాయి.

ఒకే దేశం - ఒకే ఎన్నిక

బిల్లు: 2024 డిసెంబరు

- లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణ యోచన.
- పూర్వ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన 2023 సెప్టెంబరులో ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు.
- ఆ కమిటీ సిఫారసుల మేరకు 2024 డిసెంబరులో లోక్‌సభకు రాజ్యాంగ సవరణ బిల్లు సమర్పణ.

ప్రతిపాదిత విధానం

ప్రస్తుత స్థితి: ఇది ఇంకా చట్టంగా రూపొందలేదు... ప్రస్తుతం సంయుక్త సభాసంఘం పరిశీలనలో ఉంది.

ఐక్యతా సూత్రం:
లోక్‌సభ, శాసనసభలకు దేశమంతటా ఒకేసారి ఎన్నికలు నిర్వహించే ప్రక్రియను సమన్వయం చేసే ప్రతిపాదన ఇది. ఎన్నికల వ్యయం తగ్గింపుతోపాటు తరచూ ఎన్నికల ప్రవర్తన నియమావళి వల్ల అభివృద్ధి పనులకు తలెత్తే అంతరాయాల తొలగింపు దీని లక్ష్యం.

ఒకే దేశం - ఒకే పౌర స్మృతి

ప్రస్తుతం అమలులోగల పౌర స్మృతి వాస్తవానికి వివక్షాపూరితమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎర్రకోట వేదికగా పేర్కొన్నారు.

- రాజ్యాంగ స్ఫూర్తితోపాటు సుప్రీంకోర్టు కూడా దీన్ని సమర్థిస్తున్నాయి. రాజ్యాంగ నిర్మాతల స్వప్న సాకారం అందరి సమష్టి బాధ్యత.
- ఈ కీలకాంశంపై విస్తృత జాతీయ చర్చ అవశ్యం... లౌకిక పౌర స్మృతి నేటి తక్షణావసరం. దీని అమలుకు మనం ముందడుగు వేయాలి.

ఐక్యతా సూత్రం: లౌకిక పౌర స్మృతి దేశాన్ని మతపరమైన వివక్ష నుంచి విముక్తం చేస్తుంది. అంతేకాకుండా సామాన్యులలో పరాయీకరణ భావన తొలగి, ఐక్యత ఇనుమడించడం ద్వారా 'ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్' స్ఫూర్తి బలపడుతుంది.

ఇతర ప్రాంతాల్లో ప్రజలకు గల ఆస్తి హక్కు అక్కడ నివసించే ఇతర రాష్ట్రాల వారికి ఉండేవి కావు.

ఆర్టికల్ 370ని 2019 ఆగస్టు 5న రద్దు చేయడం ద్వారా "ఒకే దేశం-ఒకే చట్టం-ఒకే రాజ్యాంగం" స్ఫూర్తిని పునరుద్ధరించింది. ఆ తర్వాత సర్వోన్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) కూడా ఈ చారిత్రక నిర్ణయాన్ని సమర్థించింది.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఏడు దశాబ్దాలకు 'ఒకే దేశం-ఒకే రాజ్యాంగం'పై సంకల్పం నెరవేరింది. సర్దార్ పటేల్‌కు కృతజ్ఞతగా

ముఖపత్ర కథనం

రోడ్డు-రైలు మార్గాలు.. ఇంటర్‌నెట్

దూరం తగ్గింపు నుంచి సమాచార ప్రదాన సౌలభ్యం దాకా..




ఒకే దేశం - ఒకే గుర్తింపు - ఆధార్

- బయోమెట్రిక్, జనాభా సంబంధిత సమాచారం ప్రాతిపదికగా డిజిటల్ గుర్తింపును జారీచేసే ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ వ్యవస్థ.
- ఈ డిజిటల్ గుర్తింపుతో యూపీఐ, డిజిలాకర్, ఉమంగ్ యాప్, ఇ-సైన్ వంటి అనేక జాతీయ సేవలు అనుసంధానితమయ్యాయి.

144 కోట్లకు పైగా ఆధార్ (ఒకే దేశం - ఒకే గుర్తింపు) సంఖ్యలు జారీ అయ్యాయి.

ఒకే దేశం - ఒకే గ్యాస్ గ్రిడ్

- ఇంటింటికీ ఎల్‌పీజీ, వాహనాలకు సీఎన్‌జీ ఇంధనాలను నిరంతరం అందుబాటులో ఉంచడమే దీని లక్ష్యం.
- దేశంలో 2014కు ముందు 27 ఏళ్లలో 15,000 కిలోమీటర్ల గ్యాస్ పైప్ లైన్లు మాత్రమే వేశారు.
- ఆ తర్వాత దేశవ్యాప్తంగా 34,233 కిలోమీటర్ల మేర పైప్ లైన్లు వేయడం కోసం వివిధ సంస్థలకు అనుమతి జారీ అయింది. ఇందులో 2025 జూన్ నాటికి 25,429 కిలోమీటర్ల పైప్ లైన్లు వినియోగంలోకి వచ్చాయి.
- గ్యాస్ లభ్యత, కనెక్షన్లు పెరగడంతో అనేక రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు కిరోసిన్ రహితంగా మారాయి.



ఒకే దేశం - ఒకే విద్యుత్ గ్రిడ్

- లేహ్-లద్దాఖ్ అనుసంధానంతో 2019 ఫిబ్రవరిలో 'ఒకే దేశం-ఒకే విద్యుత్ గ్రిడ్-ఒకే ఫ్రీక్వెన్సీ' లక్ష్యం నెరవేరింది.
- ఇది ఒకే ఫ్రీక్వెన్సీపై పనిచేసే ప్రపంచంలోనే అతిపెద్ద విద్యుత్ గ్రిడ్. ఇందులో 1.70 లక్షల సర్క్యూట్ కిలోమీటర్ల విద్యుత్ ప్రసార లైన్లను అదనంగా జోడించారు.

ఈ మేరకు **1.12** లక్షల మెగావాట్ల విద్యుత్ ప్రసార సామర్థ్యం సమకూరింది.

దేశంలోని ప్రతి ప్రాంతానికి అవసరాల మేరకు నిరంతర విద్యుత్తు సరఫరాపై భరోసా ఇవ్వడమే కాకుండా ప్రసార నష్టాలను కూడా తగ్గించారు.

ఒకే దేశం - ఒకే ప్రయాణ కార్డు

దేశవ్యాప్తంగా మెట్రో వ్యవస్థలు, బస్సులు, క్యాబ్‌లు, మోనో రైళ్లు సహా అన్ని పట్టణ రైల్వే నెట్‌వర్క్‌లలో వినియోగం దిశగా 'నేషనల్ కామన్ మొబిలిటీ కార్డు' (ఎన్‌సీఎంసీ)ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది.

- రవాణా సౌలభ్యం దిశగా 2019 మార్చి నెలలో 'ఒకే దేశం - ఒకే కార్డు' కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. 'ఎన్‌సీఎంసీ' ప్రాతిపదికగా దేశంలో తొలిసారి స్వదేశీ స్వయంచలిత చార్జీల వసూలు వ్యవస్థ (ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్ సిస్టమ్) రూపొందింది.
- మెట్రో, బస్సు, సబర్బన్ రైలు, టోల్ ప్లాజాలు, పార్కింగ్, స్మార్ట్ సిటీ సేవలు, చిల్లర కొనుగోళ్లు సహా అన్ని రంగాల్లో చెల్లింపులకు ప్రజలు ఈ కార్డును వాడుకోవచ్చు.

దేశమిచ్చే అత్యున్నత నివాళి ఇది. బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం 70 ఏళ్లపాటు ఈ దీర్ఘకాలిక సమస్యను పరిష్కరిస్తూ దేశవ్యాప్తంగా పూర్తిస్థాయిలో అమలు కాలేదు.

ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో అక్కడ ఎలాంటి వివక్ష లేకుండా పౌరులు ఓట్లు వేశారు. స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల తర్వాత తొలిసారి జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి భారత రాజ్యాంగంపై విధేయత ప్రకటిస్తూ పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఇప్పుడు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా దేశంలో ప్రతి ప్రాంతానికీ ఒకే రాజ్యాంగం, ఒకే చట్టపరమైన

అనుసంధానం దిశగా రోడ్డు-రైలు, జాతీయ రహదారి, డిజిటల్ వ్యవస్థలు

రోడ్లు, జాతీయ రహదారులు

దేశ రహదారి నెట్‌వర్క్

63.73 లక్షల కిలోమీటర్లతో ప్రపంచంలో రెండో అతిపెద్ద వ్యవస్థగా గుర్తింపు పొందింది.

జాతీయ రహదారుల పొడవు

2013-14 — **91,287** కి.మీ.

మార్చి 2026 — **1,46,572** కి.మీ.

పెరుగుదల సుమారు 61%



రైలు సర్వీసులు

- భారతీయ రైల్వే 2026 ఆగస్టులో 67.27 కోట్ల మంది ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చింది.
- భారత బ్రాడ్-గేజ్ రైల్వే నెట్‌వర్క్‌లో 99.6 శాతం విద్యుదీకరణ పూర్తయింది.
- ముంబయి-అహ్మదాబాద్ మధ్య 508 కి.మీ. హై-స్పీడ్ రైల్ కారిడార్ నిర్మాణం సాగుతోంది. గంటకు 350 కి.మీ. వేగంతో రైళ్లు దూసుకెళ్లేలా ఈ మార్గం రూపొందుతోంది.
- తొలి స్వదేశీ హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ రైలు 2026 జూలైలో ప్రారంభమైంది. ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధమైంది.

డిజిటల్ అనుసంధానం

- దేశంలో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 109.2 కోట్లు దాటింది. వైర్‌లెస్ డేటా ఒక జీబీ ధర ₹7.51 స్థాయికి దిగివచ్చింది.
- భారత్ నెట్ ప్రాజెక్ట్: దేశంలోని పంచాయతీల అనుసంధానం లక్ష్యంగా చేపట్టిన ఈ పథకంలో భాగంగా ఇప్పటిదాకా 2.21 లక్షలకు పైగా పంచాయతీల్లో సేవల ప్రదానానికి రంగం సిద్ధమైంది.
- ఫైబర్ - 5జీ నెట్‌వర్క్‌లు: దేశవ్యాప్తంగా సుమారు 7 లక్షల కిలోమీటర్ల ఆప్టికల్ ఫైబర్ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేయగా, 99.9 శాతం జిల్లాల్లో 5జీ సేవలు నేడు లభ్యమవుతున్నాయి.



ఐక్యతా సూత్రం: దేశంలో ఎవరెక్కడ నివసిస్తున్నా- జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలు, హై-స్పీడ్ రైళ్లు ఆయా ప్రాంతాలు, సంస్కృతుల మధ్య నేడు ప్రయాణ సౌలభ్యం కల్పిస్తున్నాయి. అలాగే, డిజిటల్ అనుసంధానం దూరాలను తగ్గించగా, గ్రామాలు కూడా ఫైబర్ నెట్‌వర్క్ ద్వారా సంధానితమయ్యాయి.

దేశవ్యాప్తంగా 162 వందే భారత్, 2 వందే భారత్ స్లీపర్, 72 అమృత్ భారత్ రైళ్ల ద్వారా అనుసంధానం, ప్రయాణ సౌలభ్యం ఎంతో మెరుగైంది.



చట్టం వర్తింపు సహా పౌరులందరికీ సమాన హక్కులు లభిస్తున్నాయి.

మరోవైపు ఈ 12 ఏళ్లలో జాతీయ సమగ్రతకు ముప్పుగా పరిణమించిన అనేక సమస్యలను దేశం అధిగమించింది. భారత్‌కు హాని తలపెడితే వదిలిపెట్టేది లేదని ఉగ్రవాదులకు, వారి సూత్రధారులకు నేడు బాగా తెలిసివచ్చింది. ఈశాన్య ప్రాంతంలో శాంతి-ప్రగతి పథానికి అనేక అవరోధాలు ఎదురైనా- చర్చలు, అభివృద్ధి, పరస్పర విశ్వాసం ప్రాతిపదికగా వేర్పాటువాద జ్వాలలు చల్లారాయి.

ఈ మేరకు అస్సాంలో 50 ఏళ్లుగా చిక్కుముడి పడిన వివాదం బోడో

అన్నదాతకు సాధికారత

గ్రామాలు, రైతుల కోసం సమీకృత వ్యవస్థ

ఒకే దేశం - ఒకే ఎరువు

‘భారత్’ బ్రాండుతో నవ శకారంభం

భారతీయ జన ఉర్వరక్ పరియోజన’ (భారత్ ప్రజా ఎరువుల పథకం) కింద ‘ఒకే దేశం, ఒకే ఎరువు’ ఇతివృత్తంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2022 అక్టోబర్ 17న ‘భారత్’ బ్రాండు యూరియాను మార్కెట్ ప్రవేశం చేయించారు.

- ఈ మేరకు దేశవ్యాప్తంగా ఒకే పేరు, ఒకే నాణ్యత ప్రమాణం, ఒకే బ్రాండు.. లో భాగంగా ‘భారత్’ యూరియా రైతులకు అందుబాటులోకి వచ్చింది.



ఒకే దేశం - ఒకే వ్యవసాయ మార్కెట్

దేశంలో ఎక్కడైనా రైతు తన పంటను విక్రయించుకోగలిగేలా ‘జాతీయ వ్యవసాయ మార్కెట్’ (నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్) లేదా ‘ఇ-నామ్’ 2016 ఏప్రిల్‌లో ప్రారంభమైంది. తద్వారా ‘ఒకే దేశం-ఒకే వ్యవసాయ మార్కెట్’ వైపు దేశం ముందడుగు వేస్తోంది.

- దేశవ్యాప్తంగా 1.80 కోట్ల మందికి పైగా రైతులు, 2.73 లక్షల మంది వ్యాపారులు ‘ఇ-నామ్’ పోర్టల్‌లో నమోదు చేసుకున్నారు.
- అలాగే 23 రాష్ట్రాలు, 4 కేంద్రపాలిత ప్రాంతాల్లోని 1,656 వ్యవసాయ మార్కెట్లు (మండీలు) ‘ఇ-నామ్’ వేదికతో అనుసంధానితమయ్యాయి.

ఇ-నామ్ ప్రారంభం నుంచి 2026 మార్చి వరకూ

₹4.84

లక్షల కోట్లకు పైగా విలువైన 205 లక్షల టన్నుల వ్యవసాయోత్పత్తుల క్రయవిక్రయాలను నిర్వహించారు.



ఒప్పందంతో ముగిసింది. అలాగే, త్రిపురలో బ్రూ-రియాంగ్ ఒప్పందం వల్ల దశాబ్దాల పాటు చెల్లాచెదురైన వేలాది మంది ప్రజలు తిరిగి సొంతగూటికి చేరారు. ‘నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర’తో కుదిరిన ఈ సయోధ్య అక్కడి దీర్ఘకాలిక అశాంతికి తెరదించింది. మరోవైపు అస్సాం-మేఘాలయ రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదం కూడా చాలా వరకు పరిష్కృతమైంది. ఇక ఈ 21వ శతాబ్దపు చరిత్రలో 2, 3 దశాబ్దాలలో సాధించిన విజయం ఒక సువర్ణాధ్యాయం కాగలదు. ఎందుకంటే- ఈ కాలంలోనే నక్సలిజం అనే భీకర సమస్యను భారత్ నిర్మూలించింది. నక్సలైట్ల ఉనికి ఫలితంగా ఒకనాడు నేపాల్ లోని పశుపతి నుంచి భారత్ లోని తిరుపతి వరకూ ‘రెడ్ కారిడార్’గా పరిగణనలో ఉండేది. దేశ ఐక్యత, సమగ్రతలకు పెను సవాలుగా పరిణమించిన నక్సలిజం బెడద నుంచి భారత్ ఇప్పుడు పూర్తిగా విముక్తమైంది.

యువత ఆకాంక్షలకు రెక్కలు

దేశంలో ఏ మూలన నివసించే కుటుంబమైనా తమ బిడ్డ ఉన్నతస్థాయికి ఎదగాలని... ముఖ్యంగా డాక్టర్ లేదా ఇంజినీర్ కావాలని కలలు గనడం సహజం. కానీ, కొన్నేళ్ల కిందటి దాకా ఇది కలగానే మిగిలిపోయింది. ఎందుకంటే- ఏ రాష్ట్రంలో, ఏ విద్యా బోర్డు పరిధిలో చదివారు.. లేదా ఏ రాష్ట్ర ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యారు? వంటి అంశాలపైనే విద్యార్థుల అవకాశాలు ఎక్కువగా ఆధారపడి ఉండేవి. ముఖ్యంగా వైద్య విద్యలో ప్రవేశం కోసం అనేక రాష్ట్ర స్థాయి, ప్రైవేట్ పరీక్షలకు హాజరు కావాల్సి వచ్చేది. దీనివల్ల ఎన్నో ఫారాలు నింపడం, వివిధ నగరాలకు ప్రయాణం, వేర్వేరు ఫీజుల చెల్లింపు, మూల్యాంకన ప్రమాణాల అనిశ్చితి వంటి సమస్యలతో విద్యార్థులు సతమతమయ్యేవారు. పేద కుటుంబాల విద్యార్థులకు ఈ యావత్ ప్రక్రియ దుర్గమ పర్వతారోహణలా భయానకంగా పరిణమించింది.

ఈ సంక్లిష్ట ప్రక్రియను ఛేదిస్తూ 2017లో జాతీయ పరీక్షల ఏజెన్సీ

(ఎన్‌టీఏ)ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇది వైద్య విద్యలో ప్రవేశానికి 'నీట్'ను ఏకైక జాతీయ పరీక్షగా నిర్దేశించింది.

అలాగే, 'జేఈఈ' వంటి ఇతర ప్రధాన పరీక్షలకు ప్రాధాన్యంతో పారదర్శక-సాంకేతికత ఆధారిత నిర్వహణకు శ్రీకారం చుట్టింది. బీహార్‌లోని ప్రభుత్వ విద్యా సంస్థ నుంచి లేదా ఢిల్లీలోని ప్రతిష్టాత్మక ప్రైవేట్ విద్యాసంస్థ నుంచి వచ్చినవారైనా 'ఒకే ప్రశ్నపత్రం-ఒకే పరీక్ష-ఒకే మూల్యాంకనం' ఆధారంగా విద్యార్థులకు ప్రవేశార్హత లభిస్తుంది. ఈ ఐక్యతా స్ఫూర్తి నేడు పాఠశాలలు, కళాశాలల పరిధిని దాటి పరిశోధన-ఆవిష్కరణల రంగం దాకా విస్తరించింది. ఇక అంతర్జాతీయ పత్రికలు, అధ్యయన సరంజామా కావాలంటే అధిక చందా చెల్లించాల్సి ఉంటుంది. దీంతో దేశంలోని ప్రభుత్వ విద్యా-పరిశోధన సంస్థల విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులకు తాజా పరిశోధన పరిణామాలపై అవగాహన అందుబాటులో లేకుండాపోయింది. ఈ సమస్యను పరిష్కరిస్తూ 'ఒకే దేశం - ఒకే చందా' (ఓఎన్ఓఎస్) పథకం ప్రారంభమైంది.

ఈ పరిణామాత్మక రూపాంతరీకరణ అంత సులభంగా వచ్చింది కాదు. జాతీయ స్థాయిలో పెను మార్పులు అవసరమైనపుడు ఎన్నో సవాళ్లు తప్పవు. అదే తరహాలో వ్యవస్థ పునరుజ్జీవనం వైపు అన్ని రకాలుగానూ కృషి కొనసాగుతూనే ఉంటుంది. ఈ క్రమంలోనే 'ఒకే దేశం-ఒకే పరీక్ష', 'ఒకే దేశం-ఒకే నియామకం' వంటి మూల సూత్రాలు విద్యారంగంలో సమాన అవకాశాలకు పటిష్ఠ పునాది వేశాయి.

భవిష్యత్ ప్రస్థానం: ఒకే దేశం - ఒకే ఎన్నిక

ఈ సమైక్యత ప్రస్థానం ఇంకా గమ్యం చేరలేదు. దేశవ్యాప్తంగా ఏటా ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ సాగుతూనే ఉంది. పర్యవసానంగా ప్రవర్తనా నియమావళి దాదాపు శాశ్వతంగా కొనసాగుతూ, పాలన యంత్రాంగం నిరంతరం పనిలో నిమగ్నం కావాల్సి వస్తోంది. ఈ పరిస్థితి తరచూ అభివృద్ధి పనుల వేగాన్ని, విధాన నిర్ణయాలను ప్రభావితం చేస్తుంది. ఈ సమస్య పరిష్కారంలో భాగంగా పునరావృత ఎన్నికల ప్రక్రియ వల్ల పరిపాలన, వనరులపై పడే భారం తగ్గించడం అవసరం. ఈ దిశగా లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేలా "ఒకే దేశం - ఒకే ఎన్నిక" భావనపై చాలా కాలం నుంచీ చర్చ నడుస్తోంది.

తరచూ ఎన్నికలతో ఖజానాపై పెనుభారం పడటమే కాకుండా, ఎన్నికల విధుల కోసం భద్రత దళాలు సహా ప్రభుత్వ సిబ్బందిని పదేపదే మోహరించాల్సిన అవసరం ఏర్పడుతుంది. తద్వారా అభివృద్ధి పనులకు ఆటంకం తప్పదు. కాబట్టి, ఏకకాలంలో ఎన్నికల ద్వారా ఈ విషమ వలయం నుంచి దేశం విముక్తమవుతుంది. దీంతో ప్రభుత్వాలు తమ పదవీకాలంలో సుస్థిర విధానాల రూపకల్పన, అమలుపై దృష్టి సారించే అవకాశం లభిస్తుంది.

దీనిపై అధ్యయనం కోసం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన 2023 సెప్టెంబరులో ఉన్నత స్థాయి కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అటుపైన ప్రజలతో, నిపుణులతో విస్తృత సంప్రదింపులు, చర్చల అనంతరం ఈ కమిటీ తన సిఫారసులతో ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. దీని ఆధారంగా కేంద్ర ప్రభుత్వం 2024 డిసెంబరు 17న లోక్‌సభలో 'రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు'తోపాటు 'కేంద్రపాలిత ప్రాంత చట్టాల (సవరణ) బిల్లు'ను ప్రవేశపెట్టింది. ప్రస్తుతం ఈ రెండు బిల్లులపై సంయుక్త సభా సంఘం (జేపీసీ) సమగ్ర పరిశీలన చేపట్టింది. తదుపరి వీటిపై పార్లమెంటులో చర్చించాల్సి ఉంది.

> **ప్రతి భారతీయుడు ఇవాళ 'ఒకే దేశం - ఒకే రాజ్యాంగం' గురించి సగర్వంగా చెప్పగలడు. ఆ మేరకు సర్దార్ సాహిబ్ నిర్దేశిత 'ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్' ఆశయ సాధనకు మేం అంకితభావంతో కృషి చేస్తున్నాం. ఈ దిశగా దేశ ఐక్యతను బలోపేతం చేసే వ్యవస్థలను మనం రూపొందించుకోవాలి. అంతేకాదు.. ఇదొక నిరంతర ప్రక్రియగా కొనసాగాలి.**
>
> *-నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

విస్తరిస్తున్న ఐక్యత పరిధి

"ఐక్యం బలం సమాజస్య తద్భావే స దుర్బలః తస్మాత్ ఐక్యం ప్రశంసంతి దృఢం రాష్ట్ర హితైషిణః" అన్నది ఆర్యోక్తి... అంటే- "ఐక్యతే సమాజానికి బలం, అది లేకపోతే సమాజం బలహీనమవుతుంది. అందువల్ల దేశ హితాన్ని కాంక్షించేవారు ఐక్యతను ప్రోత్సహిస్తారు" అని అర్థం. ఈ నేపథ్యంలో దేశ ఐక్యత, సమగ్రత సాధన మనందరి సమష్టి కర్తవ్యం. చరిత్ర రచనలో సమయం వృథా చేయకుండా, చరిత్ర సృష్టించేలా శ్రమించాలన్నది సర్దార్ పటేల్ ప్రగాఢ విశ్వాసం.

ఈ సుభాషితాన్ని కచ్చితంగా అనుసరిస్తూ- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2015లో 'ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అప్పట్లో కొందరికి ఇదొక సాంస్కృతిక కార్యక్రమంలా అనిపించి ఉండవచ్చు.. కానీ, గడచిన దశాబ్దంలో పన్ను విధానాలు, ఆహార భద్రత, సైనికులపై గౌరవం, రాజ్యాంగపరమైన సమానత్వం, పరీక్ష అవకాశాలు, జ్ఞాన సముపార్జన సౌలభ్యం వంటి ప్రతి రంగంలోనూ ఈ స్ఫూర్తి లోతుగా వేళ్లూనుకుంది. దేశం నలుమూలలా గల పౌరుల కోసం ఏకరూప వ్యవస్థను రూపొందించడమే ఏకైక లక్ష్యంగా ఈ ప్రస్థానం కొనసాగుతోంది. ●



కేంద్ర మంత్రిమండలి నిర్ణయాలు

రబీ పంటలకు కనీస మద్దతు ధర పెంపు
గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్-III పథకానికి ఆమోదం

రైతు సంక్షేమంతో పాటు పునరుత్పాదక ఇంధన లభ్యత విస్తరణకు కట్టుబడిన కేంద్ర ప్రభుత్వం ఈ దిశగా నిరంతరం కృషి చేస్తోంది. ఈ నేపథ్యంలో సెప్టెంబరు 30న కేంద్ర మంత్రిమండలి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమై, రబీ పంటలకు కనీస మద్దతు ధర పెంపు ప్రతిపాదనను ఆమోదించింది. అలాగే, గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్-III పథకంతోపాటు 'ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' (ఐటీఎంఎస్) అమలుకూ ఆమోద ముద్ర వేసింది. రైతుకు అండగా నిలవడమేగాక పర్యావరణ పరిరక్షణకూ ఈ చర్యలు తోడ్పడతాయి...

నిర్ణయం: రబీ కాలంలో 2027-28 మార్కెటింగ్ సీజన్‌కుగాను ప్రకటించిన పంటలన్నిటికీ కనీస మద్దతు ధర పెంచే ప్రతిపాదనకు మంత్రిమండలి ఆర్థిక వ్యవహారాల కమిటీ (సీసీఈఏ) ఆమోదం.

ప్రభావం: ఈ నిర్ణయంలో భాగంగా 'కుసుమ' పంటకు క్వింటాలు కనీస మద్దతు ధర అత్యధికంగా పెరిగి ₹675కు చేరింది. రేప్‌సీడ్-ఆవాలు క్వింటాలు ధర ₹413. కందులు, బార్లీ, శనగలు, గోధుమలపై కనీస మద్దతు ధర పెంపు క్వింటాలుకు ₹390, ₹136, ₹83 ₹25 మేర పెరిగింది.

- దేశంలో గోధుమల సేకరణ 2014-15 నుంచి 2025-26 మధ్య కాలంలో 3,715 లక్షల టన్నులకు పెరిగింది.
- అలాగే 2014-15 నుంచి 2025-26 మధ్య ఆరు రబీ పంటల సేకరణ 3,921 లక్షల టన్నులకు పెరిగింది.
- ఇక 2014-15 నుంచి 2025-26 మధ్య కాలంలో

గోధుమ రైతులకు కనీస మద్దతు ధర కింద చెల్లించిన మొత్తం ₹7.31 లక్షల కోట్లకు పెరిగింది.


- మరోవైపు ఆరు రబీ పంటలపై 2014-15 నుంచి 2025-26 మధ్య రైతులకు చెల్లించిన కనీస మద్దతు ధర ₹8.36 లక్షల కోట్లకు పెరిగింది.

నిర్ణయం: బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (బీఈఎస్ఎస్) అనుసంధానిత అంతర్‌రాష్ట్ర ప్రసార వ్యవస్థల ఏర్పాటుకు ఉద్దేశించిన గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్-III పథకానికి ఆమోదం.

ప్రభావం: ఈ చారిత్రక కార్యక్రమంతో దేశంలోని అంతర్‌రాష్ట్ర ప్రసార మౌలిక సదుపాయాలు బలోపేతమవుతాయి. తద్వారా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పరిధిలో 135 గిగావాట్ల దాకా పునరుత్పాదక శక్తి ప్రసారం, అనుసంధానం సాధ్యమవుతాయి.

- ఈ పథకం 2032-33 ఆర్థిక సంవత్సరం నాటికి పూర్తి కావాలన్నది లక్ష్యం కాగా, ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయం ₹1,86,405 కోట్లు.
- దేశంలో 2035 నాటికి 900 గిగావాట్ల శిలాజేతర ఇంధన స్థాపిత సామర్థ్యం సాధనకు ఇది దోహదం చేస్తుంది.
- జాతీయ దీర్ఘకాలిక ఇంధన భద్రతకు తోడ్పడటమే కాకుండా కర్బన ఉద్గారాలను తగ్గింపు ద్వారా పర్యావరణ హిత ప్రగతిని ఇది ప్రోత్సహిస్తుంది.
- ఇంధన, తయారీ, నిర్మాణ రంగాల్లో ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు పెద్ద సంఖ్యలో అందివస్తాయి.
- బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (బీఈఎస్ఎస్) తయారీ, విస్తరణతో దేశీయ ఇంధన నిల్వ పరిశ్రమలో అదనపు ఉద్యోగావకాశాలు వస్తాయి.
- ఈ పథకంలో భాగస్వాములైన రాష్ట్రాల్లో కార్యకలాపాలు, నిర్వహణ, గ్రిడ్ సమన్వయం వంటి రంగాల్లో దీర్ఘకాలిక నైపుణ్య ఉపాధి కల్పనకు వీలుంటుంది.

మంత్రిమండలి నిర్ణయాలపై విలేకరుల సమావేశం వీక్షించడానికి 'క్యూఆర్' కోడ్‌ను స్కాన్ చేయండి.



నిర్ణయం: ఢిల్లీలో ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఐటీఎంఎస్) అమలుకు ఆమోదం.

ప్రభావం: మొత్తం 42 గుర్తింపు పొందిన ట్రాఫిక్ కారిడార్లలో ఈ ప్రాజెక్టు అమలవుతుంది. దీనిలో భాగంగా కృత్రిమ మేధ (ఏఐ) పరిజ్ఞానంతో వాహన రాకపోకలను పర్యవేక్షిస్తారు.

- దీనిని మూడు దశలుగా 24 నెలల వ్యవధిలో అమలు చేస్తారు.. ఆ తర్వాత ఐదేళ్లపాటు కార్యకలాపాలు, ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతలు చూడాల్సి ఉంటుంది.
- ఈ కొత్త వ్యవస్థలో వాహనాల రద్దీ, ట్రాఫిక్ స్థితిగతులను బట్టి సమయం సర్దుబాటు చేసుకోగల అత్యాధునిక సిగ్నళ్లుంటాయి.
- ఏఐ ఆధారిత పర్యవేక్షణ కారణంగా వాహనాల దొంగతనం నిరోధం, అనుమానాస్పద వాహనాల గుర్తింపు సులభమవుతాయి. ■





51,000 మందికి పైగా అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ

యువతకు ఉజ్వల భవిష్యత్తు సన్నద్ధం చేస్తున్న ప్రభుత్వం

జాతీయ విద్యావిధానం, స్కిల్ ఇండియా మిషన్, ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన, పీఎం సేతు.. వంటి కార్యక్రమాలు యువతను భవిష్యత్తుకు సిద్ధం చేయడమే కాకుండా ఉపాధి అవకాశాలు పొందేందుకు తోడ్పడుతున్నాయి. ఈ కృషిలో భాగంగా సెప్టెంబర్ 19న నిర్వహించిన 'రోజ్‌గార్ మేళా'లో 51,000 మందికి పైగా యువతకు ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. 20వ 'రోజ్‌గార్ మేళా'లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ, యువత సాధించిన ఈ విజయం వారి సొంతకృషితోపాటు తల్లిదండ్రులు, కుటుంబసభ్యుల అంకితభావం, త్యాగాల ఫలితమేనని పని పేర్కొన్నారు.

దేశ ఆర్థికవ్యవస్థ అభివృద్ధి చెందడం, పెట్టుబడులు పెరగడం, కొత్త పరిశ్రమలు ఏర్పాటుకావడం, నూతన రంగాలు విస్తరించడంవల్ల యువతకు మరిన్ని అవకాశాలు లభిస్తాయి. నేడు ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థికవ్యవస్థల్లో భారత్ ఒకటి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దేశం 7.8 శాతం వృద్ధి రేటును నమోదు చేసింది. ప్రైవేటు రంగంలోనూ ఉపాధి అవకాశాలను వేగంగా పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు.

ఈ లక్ష్యంతోనే 'ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన' ప్రారంభించారు. ఈ పథకంలో సుమారు లక్ష కోట్ల రూపాయలు పెట్టుబడి పెడుతున్నారు. దీని ద్వారా దాదాపు 2 కోట్ల మంది యువతకు తొలిసారిగా ఉద్యోగంలోకి ప్రవేశించే అవకాశం లభిస్తుంది.

తొలి ఉద్యోగం పొందుతున్న యువతకు రూ.15,000 వరకు

ఇప్పటివరకు 12.75 లక్షల మంది యువతకు నియామక పత్రాలు

- దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో ఈ రోజ్‌మేళా నిర్వహించారు.
- కొత్తగా నియమితులైన ఉద్యోగులు భారత ప్రభుత్వ పరిధిలోని వివిధ మంత్రిత్వశాఖలు, విభాగాల్లో విధులు చేపడతారు.
- వీటిలో రెవెన్యూ విభాగం, రైల్వే మంత్రిత్వశాఖ, హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ, ఆర్థిక సేవల విభాగం, రక్షణ మంత్రిత్వ శాఖ తదితరాలు ఉన్నాయి.
- 20వ రోజ్‌గార్ మేళాతో కలిపి ఇప్పటి వరకు వివిధ ప్రభుత్వ విభాగాలు, సంస్థల్లో దాదాపు 12.75 లక్షల మంది యువతకు ఉపాధి లభించింది.

ప్రస్తుతం 1.7 కోట్ల మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఐగాట్ కర్మయోగి వేదికతో అనుసంధానమయ్యారు..

2047 నాటికి 'వికసిత్ భారత్' నిర్మాణం అనే మహత్తర లక్ష్యం దిశగా దేశం ముందుకు సాగుతున్న సమయంలో మీరంతా భారత ప్రభుత్వంలో చేరారు. ఈ లక్ష్య సాధనలో యువత కీలక పాత్ర పోషించాలి.

- నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి


భవిష్యత్తుకు యువతను సిద్ధం చేయడంపై ప్రత్యేక దృష్టి

- జాతీయ విద్యా విధానం, స్కిల్ ఇండియా మిషన్, ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన, అప్రెంటిస్‌షిప్‌లను ప్రోత్సహించేందుకు చర్యలు.
- పీఎం సేతు పథకంలో భాగంగా ₹60,000 కోట్ల పెట్టుబడితో 1,000 ప్రభుత్వ ఐటీఐలను ఆధునికీకరిస్తున్నారు.

ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. కొత్త ఉద్యోగాలను సృష్టించే యజమానులకు సైతం ప్రోత్సాహకాలు ఇస్తున్నారు. మొత్తంగా దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలను పెంచేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోంది. ■

యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తున్న రోజ్‌గార్ మేళా

నిర్వహించిన తేదీ	నియామక పత్రాల సంఖ్య
22 అక్టోబర్ 2022	75,000+
22 నవంబర్ 2022	71,000+
20 జనవరి 2023	71,000+
13 ఏప్రిల్ 2023	71,000+
16 మే 2023	70,000+
13 జూన్ 2023	70,000+
22 జూలై 2023	70,000+
28 ఆగస్టు 2023	51,000+
26 సెప్టెంబర్ 2023	51,000+
28 అక్టోబర్ 2023	51,000+
30 నవంబర్ 2023	51,000+
12 ఫిబ్రవరి 2024	1,00,000+
29 అక్టోబర్ 2024	51,000+
23 డిసెంబర్ 2024	71,000+
26 ఏప్రిల్ 2025	51,000+
12 జూలై 2025	51,000+
24 అక్టోబర్ 2025	51,000+
24 జనవరి 2026	61,000+
23 మే 2026	51,000+
19 సెప్టెంబర్ 2026	51,000+





సెమీకండక్టర్

ఆవిష్కరణలు, పెట్టుబడులు, వృద్ధికి నూతన అవకాశాలు

బలమైన ఆర్థిక వ్యవస్థ, ప్రపంచ దేశాల విశ్వాసంతో భారత్ ప్రపంచ తయారీ రంగంలో కొత్త కేంద్రంగా ఎదిగే దిశగా ముందుకు సాగుతోంది. ఈ ప్రయాణంలో సెమీకండక్టర్ పరిశ్రమ కీలక పాత్ర పోషించనుంది. సెప్టెంబర్ 17న ఢిల్లీలో జరిగిన 'సెమికాన్ ఇండియా 2026' కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ, భారత సెమీకండక్టర్ రంగం వేగంగా పురోగమిస్తోందని చెప్పారు. ఆధునిక సాంకేతికత అభివృద్ధిలో భాగస్వాములయ్యేందుకు దేశవిదేశాల్లోని ప్రతిభావంతులైన యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

సెమికాన్ ఇండియా కార్యక్రమాన్ని 2022లో ప్రారంభించారు. మొహాలీ, సూరత్ లోని రెండు కొత్త ప్లాంట్లలో వాణిజ్య ఉత్పత్తి ప్రారంభమైంది. అక్కడ తయారైన చిప్‌లు ప్రపంచవ్యాప్త వినియోగదారులకు చేరుతున్నాయి. ఫలితంగా రికార్డు సమయంలోనే దేశంలో చిప్ రూపకల్పన, పరికరాల తయారీ, పరీక్షల సామర్థ్యాలు అభివృద్ధి చెందాయి. సెమికాన్ ఇండియా 2026 కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ వివరాలను వెల్లడిస్తూ, 13.5 బిలియన్ డాలర్ల సెమీకండక్టర్ మిషన్ రెండో దశను ప్రకటించారు. అంతర్జాతీయ కంపెనీలు, స్టార్టప్‌లు, డిజైన్ సంస్థల మధ్య సహకారాన్ని సులభతరం చేసేందుకు చేపట్టిన కొత్త నియంత్రణ సంస్కరణలను వివరించారు.



గత 15 రోజుల్లో సాధించిన విజయాలు...


3,000 **కిలో మీటర్ల పొడవైన ప్రత్యేక సరకు రవాణా కారిడార్ ప్రారంభం.**

- తొలి త్రైమాసికంలో జీడీపీ 7.8 శాతం వృద్ధి.
- బ్రిక్స్ ఢిల్లీ ప్రకటనను సభ్యదేశాలన్నీ ఏకగ్రీవంగా ఆమోదించాయి.
- ముంబయిలో గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ నిర్వహించారు. ఏజెంటిక్ ఏఐ, క్వాంటమ్ సాంకేతికత ఆధారంగా సమ్మిళిత ఆర్థిక సేవలపై చర్చలు జరిగాయి.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగంలోని ముఖ్యాంశాలు...

గత రెండేళ్లలో సెమీకండక్టర్ మార్కెట్ 20 శాతానికి పైగా వృద్ధి చెందింది. ప్రధానంగా కృత్రిమ మేధ (ఏఐ) కారణంగా పెరిగిన డిమాండ్ ఇందుకు దోహదపడింది.

- లక్ష మంది ఇంజినీరింగ్ విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలన్నది ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ప్రణాళిక. ఇప్పటికే వారిలో 70,000 మందికి శిక్షణ పూర్తయింది.
- దశాబ్దం క్రితం దాదాపు 2 గిగావాట్లుగా ఉన్న సౌర విద్యుత్ సామర్థ్యం ఇప్పుడు 60 గిగావాట్లను దాటింది.





సెమీకండక్టర్ వ్యవస్థను నిర్మించడానికి సాధారణంగా దశాబ్దాల సమయం పడుతుంది. అయితే భారత్ స్వల్పకాలంలోనే గణనీయమైన విజయాలను సాధించింది. ఈ రంగాలన్నింటిలో దేశం ఏకకాలంలో పని చేసింది...

- చిప్‌ల రూపకల్పన, తయారీ.
- పరికరాలు, ముడి పదార్థాల సరఫరా.
- చిప్‌ల పరీక్ష సామర్థ్యాలు.

ప్రస్తుతం భారత్‌లో పరిశోధనలు చేస్తున్న యువ ప్రతిభావంతులు ముందుకు రావాలి. విదేశాల్లో పరిశోధనలు చేస్తున్నవారు కూడా... భారత్‌లో అధునాతన సాంకేతికతల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి.

– నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

ప్రధాన మంత్రి మోదీ పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.



‘ఉడాన్’కు 10 ఏళ్లు

అనుసంధానానికి ఊతం...

ఆత్మనిర్భర్ భారత్‌కు బలం

“హవాయి చెప్పులు వేసుకునేవారు కూడా విమానాల్లో ప్రయాణించడం చూడాలన్నది నా కోరిక.” తొలి ఉడాన్ విమాన సర్వీసు ప్రారంభం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ మాటలు చెప్పారు. నేడు ఉడాన్ గణాంకాలను పరిశీలిస్తే, అందుబాటు ధరల విమాన సేవల ద్వారా 1.68 కోట్ల మందికి పైగా ప్రజలు ప్రయోజనం పొందినట్లు తెలుస్తోంది. 2026 జూలై 4న ఈ పథకంలో సవరించిన కొత్త దశను ప్రారంభించారు. 120 కొత్త గమ్యస్థానాలకు సేవలను విస్తరించి, 4 కోట్ల మంది ప్రయాణికులకు సేవలు అందించడమే కాకుండా దేశీయ ఏరోస్పేస్ రంగాన్ని, ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాన్ని బలోపేతం చేయడం ఈ పథకం లక్ష్యం.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలిసారిగా ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం దేశానికి విమానయాన విధానాన్ని రూపొందించింది. అనంతరం 2016 అక్టోబర్ 21న ప్రాంతీయ విమాన అనుసంధాన పథకం ‘ఉడాన్’ (ఉడే దేశ్ కా ఆమ్ నాగరిక్)కు ఆమోదం తెలిపింది. ఈ పథకంలో భాగంగా తొలి విమాన సర్వీసు 2017 ఏప్రిల్ 27న ప్రారంభమైంది. పథకాన్ని ప్రవేశపెట్టి పదేళ్లు పూర్తయ్యాయి. ఈ దశాబ్ద కాలంలో ఉడాన్ ద్వారా 679 మార్గాల్లో సేవలు అందుబాటులోకి వచ్చాయి. 95 విమానాశ్రయాలు, హెలిపోర్టులు, జల విమానాశ్రయాలను అనుసంధానించి ప్రాంతీయ విమాన రవాణాలో విశేష మార్పులు తీసుకొచ్చింది. 2026 జూలై నాటికి 1.68 కోట్ల మందికి పైగా ప్రయాణికులు తక్కువ ఖర్చుతో కూడిన సేవల ద్వారా ప్రయోజనం పొందారు.

“రాబోయే సంవత్సరాల్లో చిన్న నగరాల్లో 100 కొత్త విమానాశ్రయాలు, 200 కొత్త హెలిప్యాడ్‌లు నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించి, ప్రభుత్వం ఉడాన్ పథకాన్ని మరింత విస్తరించింది. ఈ పథకం భారత విమానయాన రంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చింది.

- నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

భారత ఆకాంక్షలకు ప్రతీక

2016 అక్టోబర్ 21న ప్రారంభమైన ఉడాన్ పథకం, 'హవాయి చెప్పులు' వేసుకునే సామాన్యులు కూడా 'హవాయి జహాజ్'లో ప్రయాణించాలన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆశయాన్ని దేశవ్యాప్త ఉద్యమంగా మార్చింది. ప్రతి భారతీయుడికీ విమాన ప్రయాణాన్ని సులభతరం చేస్తూ అందుబాటులోకి తెస్తోంది. నేడు ఉడాన్ కేవలం రవాణా అనుసంధాన పథకం మాత్రమే కాదు. రైతులు, విద్యార్థులు, చేతివృత్తుల కళాకారులు, వ్యాపారులకు కొత్త అభివృద్ధి అవకాశాలను కల్పిస్తూ భారత ప్రజల ఆకాంక్షలకు ప్రతీకగా నిలుస్తోంది. రెండో, మూడో శ్రేణి నగరాల నుంచి మారుమూల ప్రాంతాల వరకు ఆర్థికాభివృద్ధి, పర్యాటకం, ఉపాధి, సామాజిక సమ్మిళితత్వానికి విమానయాన రంగం శక్తిమంతమైన చోదకశక్తిగా మారింది.

భారత విమానయాన ప్రస్థానంలో మరో మైలురాయి

పథకం విజయాలు, అనుభవాల ఆధారంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం 2026 మార్చి 25న పునరుద్ధరించిన పథకానికి ఆమోదం తెలిపింది. 2026 ఏప్రిల్ 4న ప్రారంభించిన ఈ

అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ (ఐసీఏఓ) చేపట్టిన 'ఎకనామిక్ బెనిఫిట్స్ ఆఫ్ సివిల్ ఏవియేషన్: రిపుల్స్ ఆఫ్ ప్రాస్పెరిటీ' అధ్యయనం ప్రకారం, విమాన రవాణా అనుసంధానంపై ఖర్చు చేసే ప్రతి రూపాయి ఆర్థిక వ్యవస్థపై 3.25 రెట్ల ప్రభావం చూపుతుంది. ఉపాధిపై దీని ప్రభావం 6.1 రెట్లు ఉంటుంది.

సవరించిన ఉడాన్ పథకం దేశవ్యాప్తంగా ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, మారుమూల ప్రాంతాల్లో విమాన రవాణా అనుసంధానాన్ని పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. రాబోయే పదేళ్లలో పౌర విమానయాన ఆధారిత అభివృద్ధిని వేగవంతం చేసేందుకు దాదాపు ₹29,000 కోట్లు ఖర్చు చేయనున్నారు. ప్రస్తుతం సేవలు లేని విమాన రన్‌వేల నుంచి 100 విమానాశ్రయాలను అభివృద్ధి చేయడం, పర్వత ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలు, ఆకాంక్షిత ప్రాంతాల్లో 200 హెలిపోర్టులను ఏర్పాటు చేయడం ఈ పథకంలో చేర్చారు. 'వికసిత్ భారత్ 2047' లక్ష్యాన్ని సాకారం చేయడంలో ఇది గణనీయమైన పురోగతికి దోహదం చేస్తుంది. ఈ కొత్త దశ చివరి అంచె వరకు రవాణా అనుసంధానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. దేశంలోని ప్రతి ప్రాంతంలో 'సబ్‌కీ ఉడాన్, సబ్‌కా వికాస్' ఆశయం నెరవేరేలా చేస్తుంది. ■

'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమ బలోపేతం దిశగా..

ఉడాన్ కొత్త దశలో మారుమూల, చేరుకోవడానికి కష్టమైన ప్రాంతాల కోసం రెండు 'ధ్రువ్' హెలికాప్టర్లు, రెండు 'డోర్నియర్' విమానాలను కొనుగోలు చేయనున్నారు. దీనివల్ల చిన్న విమానాల కొరత తగ్గడంతోపాటు 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమంలో భాగంగా దేశ విమానయాన పరిశ్రమకు ప్రోత్సాహం లభిస్తుంది. ప్రాంతీయ మార్గాల్లో విమాన సేవలు దీర్ఘకాలం కొనసాగేందుకు, ప్రయాణికుల సంఖ్యను పెంచేందుకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) సహాయాన్ని ఐదేళ్ల వరకు పొడిగించే వెసులుబాటును ఈ పథకంలో కల్పించారు.





అన్నపూర్ణ పథకంలో భాగంగా నాలుగో విడత నిధుల విడుదల

బెంగాల్ మహిళలకు సరికొత్త బలం

ఈ ఏడాది మే 4న పశ్చిమ బెంగాల్ పరివర్తన దిశగా కొత్త మార్గాన్ని ఎంచుకుంది. ఈ ప్రక్రియలో మహిళలు కీలక పాత్ర పోషించారు. మహిళలను స్వావలంబన దిశగా నడిపించేందుకు, వారి జీవితాలను సులభతరం చేసేందుకు ఉద్దేశించిన పథకాలను వేగంగా అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పని చేస్తున్నాయి.

మాతృమూర్తులు, సోదరీమణులు కుటుంబంలో ఎన్నో బాధ్యతలు నిర్వర్తిస్తారు. మహిళ తన కుటుంబాన్ని అన్ని విధాలా చూసుకుంటుంది. అత్యవసర ఖర్చుల విషయంలో ఆందోళన తగ్గితే వారి ఆత్మవిశ్వాసం మరింత పెరుగుతుంది. ఈ లక్ష్యంతోనే పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అన్నపూర్ణ పథకాన్ని ప్రారంభించింది. సెప్టెంబర్ 17న ఈ పథకంలో భాగంగా 1.5 కోట్ల మంది మహిళల ఖాతాల్లో ఒక్కొక్కరికి ₹3,000 చొప్పున జమ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, బెంగాల్ మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే దిశగా ఇదొక ముఖ్యమైన ప్రయత్నమని అన్నారు. అర్హత కలిగిన ఏ ఒక్క మహిళ కూడా పథక ప్రయోజనాలకు దూరం కాకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యం. ఒక తల్లికి ఈ డబ్బు తన బిడ్డ చదువు ఖర్చులకు ఉపయోగపడవచ్చు. ఒక సోదరికి మందులు లేదా ఇంటికి అవసరమైన వస్తువులు కొనుగోలు చేసేందుకు తోడ్పడవచ్చు. బెంగాల్ మహిళలకు నిర్ణయాలు తీసుకునే శక్తి, ముందుకు సాగే ధైర్యం కూడా ఉండాలన్నదే తమ ఆశయమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ విషయంలో అన్నపూర్ణ పథకం ప్రధాన పాత్ర పోషిస్తోంది. బెంగాల్ మహిళల జీవనాన్ని సులభతరం చేయడం, జీవన సౌలభ్యాన్ని పెంచడం కొత్త ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని చెప్పారు. అందుకే 'కోథా కోమ్, కాజ్ బేషీ' అంటే 'మాటలు తక్కువ, పని ఎక్కువ' అనే మార్గదర్శక సూత్రాన్ని అనుసరించినట్లు వివరించారు.ఈ ఆలోచనతోనే అన్నపూర్ణ పథకాన్ని ప్రారంభించారు.

జీవితంలోని ప్రతి దశలో ఎదురయ్యే సవాళ్ల పరిష్కారానికే అత్యధిక ప్రాధాన్యం

గర్భధారణ సమయంలో పోషకాహారం	మాతృ వందన యోజన
ఆడ శిశు భ్రూణహత్యల నివారణ	బేటీ బచావో బేటీ పఢావో
మరుగుదొడ్లు లేక బాలికలు చదువు మానేయకుండా చర్యలు	లక్షలాది మరుగుదొడ్ల నిర్మాణం
బాలికల చదువు కొనసాగింపు	సుకన్య సమృద్ధి యోజన
బాలికలకు సైనిక్ పాఠశాలల్లో ప్రవేశం	సైనిక్ పాఠశాలలు తెరవడం
కుమార్తెలు సొంత వ్యాపారాలు ప్రారంభించేందుకు అవకాశం	ముద్రా యోజనలో భాగంగా పూచీకత్తు లేని రుణాలు
మాతృత్వం తర్వాత కూడా ఉద్యోగం కొనసాగించే అవకాశం	ప్రసూతి సెలవుల పొడిగింపు
గ్రామీణ యువతులకు కొత్త ఆదాయ అవకాశాలు	స్వయం సహాయక సంఘాలు
వంటింటి పొగ నుంచి ఉపశమనం	ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు
ఇంటికే నీటి సదుపాయం	'హర్ ఘర్ నల్ సే జల్' పథకం
చీకటి నుంచి విముక్తి	సౌభాగ్య యోజనలో భాగంగా ఉచిత విద్యుత్ కనెక్షన్లు
ఆర్థిక భారం గురించి ఆందోళన లేకుండా వైద్య సేవలు	ఆయుష్మాన్ కార్డు
బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి	జన్ ధన్ యోజన
ఇంటి ఆస్తిపై హక్కులు	ప్రధానమంత్రి ఆవాస్ యోజన





మాతృమూర్తులు, సోదరీమణులు, కుమార్తెల.. జీవితంలోని ప్రతి దశలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడానికే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చాం. మనమంతా కలిసి కొత్త బెంగాల్‌ను నిర్మిస్తాం. వికసిత్ బెంగాల్ బలంతో వికసిత్ భారత్ సంకల్పం మరింత బలపడుతుంది.

- నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే పథకంపై పని మొదలైంది. ఇంత పెద్ద సంఖ్యలో మహిళల బ్యాంకు ఖాతాల్లో డబ్బు జమ కావడం ప్రారంభమైంది. ఇక డబ్బులు కట్ అవ్వడం అన్నదే లేదు, మధ్యవర్తులు లేరు. బెంగాల్ లో ఇప్పుడు డబ్బులు కట్ అయ్యేందుకు తావులేదు. (ఎఖోన్ బాంగ్లాయ్ కట్ మనీ చోలే నా).

కొత్తగా మరో 50 లక్షల పేద కుటుంబాలకు శాశ్వత గృహాలు

గత 12 ఏళ్లలో గత ప్రభుత్వాల హయాంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు అనేకం సకాలంలో బెంగాల్ కు చేరలేదు. దీనివల్ల పేద కుటుంబాలు అత్యధికంగా నష్టపోయాయి. ఇప్పుడు నిలిచిపోయిన ఈ పథకాలను వేగంగా ముందుకు తీసుకెళ్తున్నారు.

బెంగాల్ లో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో భాగంగా శాశ్వత గృహాలు పొందేందుకు అర్హులైన 50 లక్షలకు పైగా పేద కుటుంబాలను గుర్తించారు. ఇక్కడ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనను కూడా అమలు చేస్తున్నారు. బెంగాల్‌లో పెండింగ్‌లో ఉన్న ప్రతి పథకం, నిలిచిపోయిన ప్రతి ప్రాజెక్టు ఇప్పుడు కొత్త ఉత్తేజంతో ముందుకు సాగుతున్నాయి. ●

ప్రధానమంత్రి మోదీ పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

'పర్యావరణ భవిష్యత్తు, వాతావరణ మార్పుల గమనశీలత'పై అంతర్జాతీయ సదస్సు


అభివృద్ధితోపాటే పర్యావరణ పరిరక్షణ

దృఢమైన విధానాల ఫలితంగా అభివృద్ధి, పర్యావరణ సుస్థిరత ఒకేసారి సాధ్యమని భారత్ నిరూపించింది. గత దశాబ్ద కాలంలో పర్యావరణానికి సంబంధించిన ప్రతి రంగంలో దేశం అపూర్వమైన పురోగతి సాధించింది. ఫలితంగా పారిస్ కాప్-21 ఒప్పందం నిర్దేశించిన లక్ష్యాలను గడువుకంటే ముందే చేరుకున్న ఏకైక జీ-20 దేశంగా భారత్ నిలిచింది. సెప్టెంబర్ 19న 'పర్యావరణ భవిష్యత్తు, వాతావరణ మార్పులు' అనే అంతర్జాతీయ సదస్సును ప్రారంభించిన సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, భారత్‌లో తలసరి కర్బన ఉద్గారాలు ప్రస్తుతం ప్రపంచ సగటులో సగం కంటే తక్కువగా ఉన్నాయని తెలిపారు.

కర్బన ఉద్గారాల విషయంలో ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అపోహ గురించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రస్తావించారు. అభివృద్ధి చెందుతున్న దేశాలపై తరచూ అన్యాయంగా నిందలు మోపుతున్నారని చెప్పారు. అభివృద్ధి చెందిన దేశాల్లో తలసరి కర్బన ఉద్గారాలు భారత్ కంటే ఆరు రెట్లు ఎక్కువగా ఉన్నాయని గుర్తు చేశారు. ప్రపంచ దేశాలను కలుపుకొంటూ పర్యావరణ పరిరక్షణలో భారత్ కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. శిలాజేతర ఇంధనాలు, సౌర విద్యుత్ సామర్థ్యంలో ప్రపంచస్థాయి ప్రమాణాలను సాధించింది.







గత 12 ఏళ్లలో పర్యావరణానికి సంబంధించిన ప్రతి రంగంలో భారత్ అసాధారణ పురోగతి సాధించింది. పునరుత్పాదక ఇంధనంపై ప్రత్యేకంగా దృష్టి సారించాం. పర్యావరణ పరిరక్షణలో ఇది ముఖ్యమైన పాత్ర పోషించింది.

- నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

జల సంరక్షణ నుంచి ప్రకృతి వ్యవసాయం వరకు..

- జల సంరక్షణ: 'వర్షపు నీటిని ఒడిసిపట్టడం' కార్యక్రమంలో భాగంగా 70,000కు పైగా 'అమృత్ సరోవర్లు', 1.5 కోట్ల వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాల ఏర్పాటు.
- ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన, 'పర్ డ్రాప్, మోర్ క్రాప్' కార్యక్రమం ద్వారా 2 కోట్ల మందికి పైగా రైతులకు ప్రయోజనం.
- జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ లో భాగంగా 12.5 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో 24,000 ప్రకృతి వ్యవసాయ క్లస్టర్ల ఏర్పాటు.
- వాతావరణ మార్పులను తట్టుకోగల 3,000 పంట రకాల అభివృద్ధి..
- గత 12 ఏళ్లలో దట్టమైన అటవీ విస్తీర్ణం 22 శాతానికి పైగా పెరిగింది.

స్వచ్ఛ ఇంధనం


12 ఏళ్లలో సౌర విద్యుత్ సామర్థ్యం 2 గిగావాట్ల నుంచి 160 గిగావాట్లకు పైగా పెరిగింది.

3 మిలియన్ల మంది రైతులకు సౌర పంపులు అందాయి. కుసుమ్ పథకంలో భాగంగా

50 లక్షల ఇళ్లకు సౌర విద్యుత్ అనుసంధానం కల్పించారు. ఒక్కో కుటుంబానికి ₹80,000 వరకు ఆర్థిక సహాయం అందించారు.

20 కోట్ల టన్నుల కర్బన ఉద్గారాలను తగ్గించారు. 'ఒక దేశం - ఒక గ్రిడ్' కార్యక్రమం ద్వారా

- ప్రభుత్వ కృషి వల్ల శిలాజేతర ఇంధన విద్యుత్ సామర్థ్యం నాలుగు రెట్లు పెరిగింది.



పరిశుభ్రమైన, ఆధునిక రవాణా

- దేశ తొలి హైడ్రోజన్ రైలు పరిశుభ్రమైన, పర్యావరణహిత రవాణా దిశగా గొప్ప విజయం.
- గత ఏడాది విద్యుత్ వాహనాల అమ్మకాలు 25 లక్షలకు చేరుకున్నాయి. 2014కు ముందు ఈ సంఖ్య 3,000 కంటే తక్కువ. అంటే 950 రెట్లు పెరుగుదల.





72వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను ప్రదానం చేసిన గౌరవ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

భారతీయ చలనచిత్ర రంగంలో భవిష్యత్ అవకాశాలు

సెప్టెంబర్ 22, 2024న గుజరాత్ రాష్ట్రం కేవడియాలోని, ఏక్తా నగర్‌లో జరిగిన కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను ప్రదానం చేశారు. భారతీయ చలనచిత్ర రంగానికి అసాధారణ సేవలందించినందుకు దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం అందుకున్న ప్రముఖ నటుడు అనంత్ నాగ్ సహా పలువురికి రాష్ట్రపతి పురస్కారాలు అందజేశారు. పురస్కార గ్రహీతల ప్రతిభ, అంకితభావం, కృషిని అభినందించారు. భారతీయ చలనచిత్రాలు.. దేశ ప్రజల కలలు, సంప్రదాయాలు, పోరాటాలు, భవిష్యత్ అవకాశాలకు ప్రతిబింబమని పేర్కొన్నారు.

నిజమైన తార వెలుగునిస్తుంది... చీకటిని కాదు

ప్రజాదరణ పొందిన కళాకారులు, ముఖ్యంగా పిల్లలు, యువతపై చూపే ప్రభావాన్ని గౌరవ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రస్తావించారు. క్రమశిక్షణతో కూడిన జీవనశైలి ప్రయోజనాలను ప్రచారం చేయాలని, ఆరోగ్యానికి హాని కలిగించే పదార్థాలకు ప్రచారకర్తలుగా వ్యవహరించవద్దని విజయవంతమైన కళాకారులకు సూచించారు. నిజమైన తార వెలుగునిస్తుంది తప్ప చీకటిని కాదు.

దేశంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో జాతీయ చలనచిత్ర పురస్కారాల వేడుకలు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికత స్ఫూర్తితో జాతీయ చలనచిత్ర పురస్కారాల వేడుకలను దేశంలోని ప్రముఖ పర్యాటక

ఏక్తా నగర్‌లో చలనచిత్ర పురస్కారాల వేడుక

72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల కోసం:

34 భాషల్లో 400 ఫీచర్ చిత్రాల దరఖాస్తులు అందాయి.

24 భాషల్లో 161 నాన్ ఫీచర్ చిత్రాల దరఖాస్తులు అందాయి.

- 22 ఫీచర్ చిత్ర విభాగాలు, 23 నాన్ ఫీచర్ చిత్ర విభాగాల్లో పురస్కారాలు ప్రదానం చేశారు.
- సాంస్కృతిక వ్యక్తీకరణకు, ప్రపంచానికి కథలు చెప్పే శక్తిమంతమైన మాధ్యమంగా భారతీయ చలనచిత్ర రంగం నిరంతరం వికసిస్తోంది.
- జాతీయ ఐక్యత పట్ల సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ దార్శనికత, నిబద్ధత నుంచి స్ఫూర్తి పొంది ఢిల్లీ వెలుపల ఏక్తా నగర్‌లో జాతీయ చలనచిత్ర పురస్కారాల వేడుకను నిర్వహించడం కీలకమైన ముందడుగు..

72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.






- ‘ఆర్టికల్ 370’ చిత్రానికి యామీ గౌతమ్ ఉత్తమ ప్రధాన పాత్ర నటి పురస్కారం అందుకున్నారు.
- ఉత్తమ కథా చలనచిత్ర పురస్కారం ‘ఆర్టికల్ 370’కు లభించింది.
- ‘భక్షక్’ చిత్రానికి సంజయ్ మిశ్రా ఉత్తమ సహాయ నటుడిగా ఎంపికయ్యారు.
- ఉత్తమ సహాయ నటి పురస్కారాన్ని ‘మహారాజా’ చిత్రానికి సచనా నమిదాస్, ‘మిత్వా’ చిత్రానికి రూపశ్రీ వరకాడి సంయుక్తంగా అందుకున్నారు.
- సంపూర్ణ వినోదాన్ని అందించే ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా ‘కల్కి 2898 ఏడీ’ నిలిచింది.



- ‘భ్రమయుగం’ చిత్రానికి మమ్ముట్టి, ‘చందూ ఛాంపియన్’ చిత్రానికి కార్తిక్ ఆర్యన్ సంయుక్తంగా ఉత్తమ ప్రధాన నటుల పురస్కారాన్ని గెలుచుకున్నారు.
- ‘స్వాతంత్ర్య వీర్ సావర్కర్’ చిత్రానికి రణ్‌దీప్ హుడా ఉత్తమ తొలి చిత్ర దర్శకుడి పురస్కారం అందుకున్నారు.

ప్రాంతాలకు తీసుకెళ్తున్నట్లు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

ప్రధాన మంత్రి ఆలోచనలకు అనుగుణంగా జాతీయ కార్యక్రమాలను సంప్రదాయ వేదికలకే పరిమితం చేయకుండా దేశంలోని వివిధ ప్రాంతాలకు విస్తరించడం లక్ష్యం. భవిష్యత్తులో జాతీయ చలనచిత్ర పురస్కార వేడుకల నిర్వహణకు తమ రాష్ట్రాల్లోని ఉత్తమ పర్యాటక ప్రాంతాలను ప్రతిపాదించాలని ఆయన రాష్ట్రాలను ఆహ్వానించారు. ఈ కార్యక్రమం వల్ల జాతీయ చలనచిత్ర పురస్కారాల వేడుకలు సమావేశ మందిరాలకే పరిమితం కాకుండా సామాన్య ప్రజలకు చేరువవుతాయి.



జాతీయ చలనచిత్ర పురస్కారాలకు ఘన స్వాగతం పలికిన గుజరాత్

గుజరాత్‌లో జరిగిన ఈ వేడుక జాతీయ చలనచిత్ర పురస్కారాల ప్రస్థానంలో కొత్త అధ్యాయానికి నాంది పలికింది. జాతీయ చలనచిత్ర పురస్కారాల వేడుకలను ఢిల్లీ వెలుపల నిర్వహించే కొత్త సంప్రదాయాన్ని ప్రారంభించినందుకు సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్ కృతజ్ఞతలు తెలిపారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ వారసత్వం, దార్శనికతతో ముడిపడిన కేవడియాలోని ఏక్తా నగర్‌లో ఈ ప్రతిష్ఠాత్మక వేడుకను నిర్వహించడం గుజరాత్‌కు గర్వకారణమని అన్నారు. ●



బారాపుల్లా మూడో దశ ఎలివేటెడ్ కారిడార్‌ను ప్రారంభించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా

దేశ రాజధాని అనుసంధానతకు సరికొత్త ఉత్తేజం

2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే దిశగా భారత్ ముందుకు సాగుతోంది. ఈ అభివృద్ధి ప్రయాణానికి రాజధాని ఢిల్లీ ప్రతిబింబంగా నిలుస్తోంది. ఈ లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఇక్కడ మౌలిక సదుపాయాలను విస్తరిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 29న కేంద్ర హోం మంత్రి అమిత్ షా బారాపుల్లా మూడో దశ కారిడార్‌ను ప్రారంభించారు. దీని వల్ల ఢిల్లీ, పరిసర ప్రాంతాల ప్రజలకు అంతరాయం లేని రవాణా అనుసంధానం లభించడంతోపాటు ఇంధనం, సమయం ఆదా అవుతాయి..

ఢిల్లీ అభివృద్ధి ప్రస్థానంలో కీలక అధ్యాయం

రూ.1,941 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించి, మరికొన్నింటికి శంకుస్థాపన చేయడంతో దేశ రాజధాని అభివృద్ధి ప్రస్థానంలో మరో ముఖ్యమైన అధ్యాయం చేరింది.

- దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బారాపుల్లా ఎలివేటెడ్ రోడ్డు మూడో దశను ఇప్పుడు ఢిల్లీ ప్రజలకు అంకితం చేశారు.
- మయూర్ విహార్ ఫేజ్-1 నుంచి ఎయిమ్స్ వరకు సిగ్నళ్ల వద్ద ఆగాల్సిన అవసరం లేకుండా ప్రయాణించవచ్చు. ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది. సమయం ఆదా అవుతుంది. లక్షలాది మంది రోజువారీ ప్రయాణం సులభతరమవుతుంది.
- ముకర్బా చౌక్ అండర్‌పాస్‌తోపాటు మోదీ మిల్–సావిత్రి సినిమా ఫ్లైఓవర్, లోనీ అండర్‌పాస్ కూడా ఢిల్లీ రవాణా అనుసంధానాన్ని గణనీయంగా బలోపేతం చేస్తాయి.
- సమయం ఆదా చేయడం, ప్రయాణాన్ని సులభతరం చేయడం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ●



PMO India @PMOIndia

Free Trade Agreements हमारे युवाओं के लिए संभावनाओं के नए द्वार बना रहे हैं।


इस तरह के trade agreements से हमारे entrepreneurs के लिए नई partnerships के रास्ते खुलते हैं, नए markets के रास्ते खुलते हैं और हमारे युवाओं के लिए career में नई possibilities बनती हैं: PM @narendramodi



Rajnath Singh @rajnathsingh

तकनीक को आम नागरिक की ज़िंदगी का हिस्सा बनाकर जीवन आसान बनाना ही मोदी जी का विज़न है।

जनधन, UPI, आयुष्मान भारत और 5G नेटवर्क जैसी पहलों के माध्यम से प्रधानमंत्री @narendramodi जी ने भारत को 'विकसित भारत' के संकल्प की ओर तेज़ी से आगे बढ़ाया है। उनके इन प्रयासों ने जनविश्वास को और मज़बूत किया है।



Amit Shah @AmitShah

आने वाले दिनों में नशामुक्त मित्र देश के 10 लाख स्कूलों, कॉलेजों और शिक्षण संस्थानों तक पहुंचकर युवाओं को जागरूक करेंगे।



Nitin Gadkari @nitin_gadkari

Under the visionary leadership of Hon'ble Prime Minister Shri @narendramodi Ji, Ayushman Bharat has emerged as a transformative force in India's healthcare journey, ensuring that quality healthcare is more accessible, affordable and people-centric.



Nirmala Sitharaman Office @nsitharamanoffc

In 2014, Hon'ble PM Shri @narendramodi opened the doors of banking to everyone through PM Jan Dhan accounts, without requiring a minimum balance.

In 2015, PM MUDRA Yojana enabled small entrepreneurs to access loans without collateral.

By repaying their loans on time, beneficiaries have been able to access higher amounts, strengthen their credit profiles and build greater credibility with banks.

Today, many are growing their businesses and accessing regular banking facilities.



Kiren Rijiju @KirenRijiju

Union Cabinet, under the leadership of Hon'ble PM Shri @narendramodi ji, approves enhancement of the wage ceiling for mandatory #EPFO coverage from ₹15,000 to ₹25,000 per month.
The decision is expected to bring 51 lakh+ additional employees under mandatory EPFO coverage.

Modi pays tributes to legendary poet 'Dinkar'

Agencies
letters@hindustantimes.com

NEW DELHI: Prime Minister Narendra Modi on Wednesday paid tribute to the legendary Hindi poet, freedom fighter, and Padma Bhushan awardee Ramdhari Singh 'Dinkar' on his 118th birth anniversary, remembering him as a towering literary figure whose fiery works continue to instil national pride and self-respect in generations of Indians.

In a post on X, PM Modi noted that Dinkar's spirited compositions, rich with public awakening and patriotic fervour, will remain a timeless source of inspiration.

"On the birth anniversary of the National Poet Ramdhari Singh Dinkar, I offer my deepest respects to him a hundredfold. His fiery poems, brimming with the sentiments of public awakening and national pride, continue to infuse valour, vigour, and self-respect into the hearts of the countrymen even today. His works not only enrich literature but also inspire devotion to the motherland. His towering personality and timeless creations will guide generations of Indians for ages to come," he said. Born on September 23, 1908, Dinkar emerged as one of the most prominent modern Hindi poets in the country.

Other key leaders also paid homage to Dinkar's lasting contribution to Indian literature.

UP CM Yogi Adityanath said, "...With his impartial and fearless pen, he awakened national pride and infused new energy into the consciousness of every individual." Bihar CM Samrat Choudhary highlighted Dinkar's mastery of patriotic compositions, public consciousness, and 'veer ras' (heroic sentiment).

Ayushman Bharat@8: 60cr citizens covered

13Cr Availed Scheme, 48.5Cr Cards Created

TIMES NEWS NETWORK



PM Modi said Ayushman Bharat had transformed healthcare access for millions & described it as the world's largest health assurance scheme

New Delhi: Eight years after Ayushman Bharat was launched with the aim of making quality and affordable healthcare accessible to people, the scheme now covers more than 60 crore beneficiaries, with over 13 crore people having availed treatment worth over Rs 2 lakh crore through 39,000-plus empanelled public and private hospitals.

PM Narendra Modi, marking the eight-year milestone in a post on X, said Ayushman Bharat had transformed healthcare access for millions and described it as the world's largest health assurance scheme. He highlighted the Rs 5 lakh annual health cover available to more than 60 crore people and said the scheme had enabled savings on medical expenses, benefiting poor and middle-class families.

Modi also highlighted the expansion of healthcare closer to people through Ayushman Arogya Mandirs, which have recorded more than 500 crore visits. He said the journey represented govt's commitment to accessible and affordable healthcare.

Sharing the latest figures, health minister J P Nadda said more than 60 crore people were covered under the scheme and 48.5 crore-plus cards had been created. He highlighted the human impact of the numbers, pointing to families being protected from the burden of medical expenses, patients receiving timely treatment and households being able to face illness without the fear of financial hardship.

Even At Peak of Power, Keep Service Above Self: PM to Youth

Our Political Bureau

New Delhi: In an outreach to Gen Z workers of the BJP, Prime Minister Narendra Modi underlined on Thursday that serving the people should always be their highest priority, even at the peak of power. Addressing young party volunteers of the ongoing Seva Sankalp Yatra, he emphasised that they are going to lead India towards becoming a developed nation by 2047 and hence should put service before ambition.

In a virtual address to the youth taking part in the two simultaneous yatras — from Vadnagar to Varanasi and Varanasi to Vadnagar — that began on his birthday on September 17, the prime minister insisted that "Sewa parmo dharma" has been the core aim of the BJP since its inception.

We will spread the message of service through service, not through words alone, says Modi

"We will give the message of service through service, not through words alone. People should know from our conduct that whatever heights of power we attain, our attitude will be that of sewa (serving the people). We will never deviate from the path of service, whatever peaks of power we reach. We will move forward with 'sewa parmo dharma (service is the prime duty)'," Modi said.

Modi reaffirmed his party's resolve to focus on the country's development over politics and polls and said youth will play a major role in realising the resolve to make India a developed nation by 2047.

Nat'l film awards will now be at tourist destinations: Vaishnaw

TIMES NEWS NETWORK



President Droupadi Murmu presents the Best Actress in a Leading Role award to Yami Gautam for her performance in Article 370 during the 72nd National Film Awards, in Gujarat, Tuesday

New Delhi: On a day Ekta Nagar in Gujarat's Kevadia — where 'Statue of Unity' holds centrestage — became the space for the 72nd National Film Awards, information and broadcasting minister Ashwini Vaishnaw on Tuesday said govt plans to take these awards to some of the best tourism destinations across states in the future.

He urged all states to send in their proposals of best tourist destinations, and prepare and execute 360 degree development plans in those areas. "The proposal of whichever state is selected, the next national film awards will be held at that tourist destination," he said.

Reflecting on PM Narendra Modi's vision when G20 summit was organised in India in 2023, Vaishnaw said that at that time too programmes related to the summit were held across different states. The same is being done with the film awards and, therefore, these are being organised and will be taken to different tourist destinations in the future, he said.

Centre signs MoUs with 21 States for next phase of UDAN

Our Bureau
New Delhi

Over 20 State governments have shown interest in the Centre's modified UDAN scheme, which aims to accelerate airport construction, expand helicopter connectivity and promote domestic aviation manufacturing.

Accordingly, the Union Ministry of Civil Aviation has signed memoranda of understanding (MoUs) with 21 States for the next phase of UDAN.

Speaking after the signing on Tuesday, Civil Aviation Minister Ram Mohan Naidu said the Centre will adopt a challenge-based approach to prioritise airport projects that could be taken up quickly.

Rather than pursuing all projects simultaneously, the Ministry intends to select priority airports and those that are relatively easier to execute.

EXPEDITING PROJECTS

"Earlier, it could take up to three years to complete these airports. We want to reduce this," Naidu said.

"From the day the project starts, we want to finish it within 18 months and give the public the opportunity to travel from there."

According to the Minister, the next phase incorporates lessons from the earlier scheme and follows workshops with States.

Further, Naidu said the remaining States were finalising their MoU documents, and the Ministry expected to complete the signing process within two-three weeks.

The scheme also envisages 200 heliports across the country, with a focus on improving access in the North-East, and remote locations.

Furthermore, Naidu said the Centre will spend almost ₹30,000 crore over the next 10 years under the next phase of UDAN. Contributions from States and other stakeholders could take the overall scale to ₹60,000 crore, he added.

NEW ENTRANTS

The scheme could also encourage new airlines to enter the market and help existing operators strengthen their operations.

Additionally, Naidu said domestic aircraft manufacturing will be an important part of the next phase, in line with the government's Atmanirbharta and Make in India objectives.

Aviation manufacturing, he said, could generate highly skilled jobs and wider employment.

In addition, Naidu said UDAN had supported the development of more than 90 airports over the past decade and benefited nearly 1.54 crore passengers through affordable air travel.

He said the next phase will cater to need for airports closer to tier-II and -III cities. "It is important for us to plan for Viksit Bharat 2047, when India should ideally have more than 350 airports," he said.

Last month, *businessline* had reported that the Centre was inviting nominations from States and Union Territories to select the first batch of 50 airports for development under the modified UDAN scheme.

PM chairs ministers' meet with reforms agenda on the table

TRIBUNE NEWS SERVICE

NEW DELHI, SEPTEMBER 23

Prime Minister Narendra Modi on Wednesday chaired a meeting of the Council of Ministers to review the government's reform agenda as the second quarter of the current fiscal year nears its end.

The meeting, held at Sewa Teerth, focused on short-, medium- and long-term goals aimed at advancing the government's Viksit Bharat vision.

The Prime Minister reviewed past progress, assessed current challenges and discussed future priorities. He emphasised the need to unleash the next generation of reforms to



ఆజాద్ హింద్ ప్రభుత్వ 83వ వ్యవస్థాపక దినోత్సవం

అక్టోబర్ 21, 2026

ఆజాద్ హింద్ ఫౌజ్

తొలి సైనిక పోరాటానికి నాయకత్వం

భారత స్వాతంత్ర్య సమరంలో ప్రతి హృదయంలో దేశభక్తిని ఉప్పొంగించిన వీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్. యువతను సంఘటితం చేసి ఆజాద్ హింద్ ఫౌజ్ (ఇండియన్ నేషనల్ ఆర్మీ) ద్వారా తొలి సైనిక పోరాటాన్ని ప్రారంభించారు. 1943లోనే అండమాన్ నికోబార్ దీవుల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి స్వతంత్ర భారతాన్ని ప్రకటించారు. తమ సొంత సైన్యం, సైనిక పోరాటాల ద్వారా దేశ ప్రజలు స్వాతంత్ర్యాన్ని సాధించగలరన్న దృఢ విశ్వాసాన్ని నేతాజీ ఆజాద్ హింద్ ఫౌజ్ ద్వారా విప్లవకారుల హృదయాల్లో నాటారు.



- నేతాజీ సుభాష్ చంద్రబోస్ 1943 అక్టోబర్ 21న ఆజాద్ హింద్ ప్రభుత్వాన్ని స్థాపించారు. ఈ ప్రభుత్వం బ్యాంకు, కరెన్సీ, తపాలా బిళ్లలను కూడా ప్రవేశపెట్టింది.
- రాణీ ఝాన్సీ రెజిమెంట్‌ను ఏర్పాటు చేయడం ద్వారా సాయుధ దళాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించేందుకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ పునాది వేశారు.



“నేతాజీ ఏకైక లక్ష్యం, ఏకైక ధ్యేయం.. భారతదేశ స్వాతంత్ర్యం. భరతమాతను బానిసత్వ సంకెళ్ల నుంచి విముక్తి చేయడమే ఆయన సిద్ధాంతం, అదే ఆయన కార్యక్షేత్రం.

నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

న్యూ ఇండియా

సమాచార్

పక్ష పత్రిక

RNI NO.: DELTEL/2020/78829 OCTOBER 16-31, 2026

RNI Registered No DELENG/2020/78811 (Publishing Date: October 1, 2026 Pages: 46)

EDITOR IN CHIEF
Dhirendra Ojha
Principal Director General
Press Information Bureau, New Delhi

PUBLISHER:
Kanchan Prasad
Director General, on behalf of
Central Bureau Of Communication

PUBLISHED FROM:
Room No-278, Central Bureau Of Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi -110003